'శ్రీనివాస్' లాంటి వారు అవసరం

● వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



నవతెలంగాణ - పర్వతగిరి

సమాజ హితం కోసం శ్రీనివాస్ లాంటి వారు అవసరమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామానికి చెందిన ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ యోగాలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి వరల్డ్ రికార్డ్ యూనియన్ సంస్థ వారు యోగాలో వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ని అందజేశారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శ్రీనివాస్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ అభినందించి మాట్లాడారు. 25ఏండ్లుగా యోగా శిక్షణ ఇస్తూ, అనేక సామాజిక, సాంఘిక సేవా కార్యక్రమాల్లో కృషిచేశాడని అన్నారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు.

నవతెలంగాణ 1

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

గురువారం జూన్ 27, 2024 www.navatelangana.com

'దీపాదాస్ మున్షి'ని కలిసిన సీఎం, ఎంపీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షిని సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కుటుంబం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం న్యూఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, ఎంపీ కడియం కావ్య కుటుంబ సభ్యులు ఇన్‌ఛార్జి దీపా దాస్‌ను కలిశారు. ఎంపీ కడియం కావ్య వెంట ఆమె తండ్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపి భర్త డాక్టర్ నజీర్ తదితరులు ఉన్నారు.

'ఉపాధిహామీ' పనులపై సందేహాలు ?



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధి హామీ చట్టం కింద 100శాతం కంటే అధికంగా పనిదినాలు చేయించడంపై కేంద్ర ప్రభుత్వం సందేహాలు వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎక్కువ పనిదినాలు నమోదైన జిల్లాల్లో స్వయంగా పర్యటించి పనులను పరిశీలించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులకు కేంద్రం నుండి వివరణ కోరుతూ లేఖ పంపారు. ఇప్పటికే ఆయా జిల్లాల అధికారులు వివరణ పంపినట్లు తెలుస్తుంది. కేంద్ర బృందం జూలై మాసంలో రానున్నందునా జరిగిన పనులను స్వయంగా చూపించడానికి సైతం ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, జనగామ జిల్లాల్లో 100శాతం కంటే అధికంగా పనిదినాలు నమోదయ్యాయి. దీనిపై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సందేహాలు వ్యక్తం చేస్తూ

జులైలో కేంద్ర బృందం రాక !

వివరణ కోరింది. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు, డిఆర్‌డిఓ అధికారులు వివరణను సైతం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించారు. కేంద్ర బృందం ఎక్కువ పనిదినాలు నమోదైన జిల్లాల్లో జూలైలో పర్యటించడానికి షెడ్యూల్ ఖరారయ్యే అవకాశముంది. వరంగల్ జిల్లాలో 232 శాతం, ములుగు జిల్లాలో 251, హన్మకొండలో 178, జనగామలో 155, మహబూబాబాద్‌లో 151 శాతం పనిదినాలు పెరిగాయి. ఈ మేరకు పనులు క్షేత్రస్థాయిలో సక్రమంగా జరిగాయా ? లేదా ? అన్న అనుమానాలు వ్యక్తం కావడంతో కేంద్రం ఈ మేరకు నివేదికలను కోరింది. వరంగల్ జిల్లాలో గత ఏడాది 21.94 లక్షల పనిదినాలను కల్పించారు. 44 వేల 402 కుటుంబాలకు ఈ పనిదినాలను కల్పించారు. గతంలో జిల్లాలో 90వేల832 కుటుంబాలు ఉపాధి హామీలో నమోదు చేసుకున్నాయి. ఇందులో 1లక్షా 91వేల27 మంది జాబ్‌కార్డులు పొందారు. ప్రస్తుతం జిల్లాలో 90వేల832 కుటుంబాలకుగాను 48వేల258 కుటుంబాలకు పనులు కల్పించాల్సిన అవసరముంది. 79వేల238 మంది జాబ్‌కార్డులు కలిగిన వారికి పనులు అవసరం. ఇప్పటి వరకు 44వేల402 కుటుంబాల్లోని 69వేల295మందికి 21.94లక్షల పనిదినాలను కల్పించారు. ఇందులో 3,857 కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పనిని కల్పించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 20 లక్షల పనిదినాలను కల్పించాలన్నది లక్ష్యం. ఇప్పటి వరకు అంటే ఏప్రిల్, మే, జూన్ మాసాల్లోనే 15లక్షల పనిదినాలను కల్పించడం గమనార్హం. ఇంత త్వరితగతిన పనిదినాలు నమోదవడం పట్ల కేంద్రం సందేహాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. స్వయంగా కేంద్ర బృందమే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉపాధి హామి కింద గత ఏడాది, ఈ ఏడాది జరిగిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించే అవకాశముంది. వేసవిలో చెరువుల్లో పూడికతీత పనులు పెద్ద మొత్తంలో చేయడంతో పనిదినాలు అత్యధికంగా పెరిగినట్లు డీఆర్‌డీఓ అధికారులు చెబుతున్నారు. కాగా ఉపాధి హామీ కింద కూలీలకు ఇచ్చే వేతనాన్ని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నుంచి పెంచింది. కూలీకి రూ.300 చెల్లించాలని ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సగటు వేతనం రూ.160 ఉండగా, ప్రస్తుతం సగటు వేతనాన్ని రూ.211 తీసుకొచ్చినట్లు డీఆర్‌డీఓ వరంగల్ జిల్లా అధికారులు చెబుతున్నారు. కాగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదు జిల్లాల్లో ఉపాధి హామి పథకం కింద చేపట్టిన పనులను స్వయంగా పరిశీలించడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారుల బృందం జూలై మొదటి వారంలో రానున్నట్లు డిఆర్‌డిఓ అధికారులు భావిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలనకు ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాది, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జరిగిన పనులను ఉన్నతాధికారుల బృందానికి చూపించడానికి కసరత్తు ప్రారంభించారు. ఏదేమైనా కేంద్ర బృందం సందర్శించి పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేస్తుందా ? లేక కొర్రీలు పెడుతుందా ? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి హామి పథకం పరిధిలో పనిచేసే సిబ్బంది కేంద్ర బృందం రాకతో తమ ఉపాధి అవకాశాలు కోల్పోతామేమోనన్న భయాందోళనకు గురవుతున్నారు.



కార్పొరేట్‌కు దీటుగా బోధన..

ఆదర్శంగా నిలుసున్న కాటాపూర్ ప్రభుత్వ పాఠశాల

11 మంది ఉపాధ్యాయులు, 149మంది విద్యార్థులు

నవతెలంగాణ -తాడ్వాయి

కార్పొరేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన జరుగుతుంది. ఆంగ్లంలో చదవడం రాయడంలో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాల మాన్పించి ఆ సర్కార్ బడిలోనే చేర్పిస్తున్నారు అంటే అతిశయోక్తి కాదు. అలాంటి ప్రత్యేకత కలిగిన పాఠశాల జెడ్పీహెచ్ఎస్ కాటాపూర్ పాఠశాల. ఆహ్లాదకరమైన వాతావరణం చల్లటి గాలి, పిల్లలతో సందడిగా కనిపిస్తున్న ఈ పాఠశాల ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలో ఉంది. పదవ తరగతి వరకు మొత్తం 149మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. పోటీ ప్రపంచంతో పరుగులు పెట్టేలా తల్లిదండ్రుల అభివద్ధికి తగ్గట్టుగా ప్రైవేటు పాఠశాలకు ఏమాత్రం తీసుకోకుండా ఇక్కడ ఉపాధ్యాయులు ఆంగ్లంలో బోధిస్తున్నారు. 11మంది ఉపాధ్యాయులు పాఠశాల సమయంలోనే కాకుండా ప్రైవేట్‌గా కూడా ట్యూషన్ క్లాసులు కూడా నిర్వహిస్తున్నారు. అందుకే ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతున్నారు. కాటాపూర్ జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల గంగారం, దామెరవాయి, నర్సాపూర్(పిఏ), పంబాపూర్ నాలుగు గ్రామపంచాయతీల విద్యార్థులు, సరిహద్దు మండలాల విద్యార్థులు కూడా చదువుకుంటున్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా సాంకేతిక (టెక్నాలజీ) పరిజ్ఞానం ఉపయోగిస్తూ ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ చేస్తున్నారు. దీంతో కాటాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆదర్శంగా నిలుస్తోంది.

ఉన్నత విద్యనందించేందుకు కృషి : ప్రధానోపాధ్యాయుడు గోరంట్ల రాజేష్



విద్యార్థులకు ఉన్నత విద్యనందించేందుకు కృషి చేస్తున్నాం. నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ సహాయ సహకారంతోపాటువ గ్రామస్తుల సహకారం కూడా అందుతోంది. దీంతో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించగలుగుతున్నాం. దీంతో విద్యార్థులు తమ పాఠశాలలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు.



'శ్రవణ్ శాస్త్రి' సేవలు ప్రశంసనీయం

● గౌతమి హై స్కూల్ యాజమాన్యం

నవతెలంగాణ -నెక్కొండ

ఆధ్యాత్మిక,వేద జ్యోతిష రంగాల్లో నెక్కొండకు చెందిన బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపల్ కల్పన అన్నారు. ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23న న్యూఢిల్లీలో జరిగిన వేద జ్యోతిష్య సమ్మేళనంలో బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. బుధవారం ప్రిన్సిపల్ అనంతుల కల్పన అధ్యక్షతన పాఠశాలలో అభినందన సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా వేదిక్ ఆస్ట్రాలజీలో పరిశీలనలు చేస్తూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తుండటం ప్రశంసనీయమన్నారు. ఢిల్లీ వేదికగా పాఠశాల పేరంటైన శ్రవణ్ అవార్డు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారి సేవలు మరింత విస్తతం కావాలని ఆకాంకించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రవణ్ శాస్త్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి వేతనాలు అందజేయాలి

● తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్(సీఐటీయూ)

రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య



నవతెలంగాణ-వరంగల్

గ్రామపంచాయతీ సిబ్బందికి, కార్మికులకు గత ఆరు నెలల వేతనాలను వెంటనే అందించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య చాగంటి వెంకటయ్య అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట యూనియన్‌తోపాటఉ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐటీయూ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలె క్టర్ డాక్టర్ సత్య శారదా దేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామపంచాయతీ సిబ్బందికి సక్రమంగా వేతనాలు అందించాలని, రూ.5 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీల్లో 50వేలమంది గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉద్యోగులు విధులుని ర్వర్తిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అనేక సేవలు అందస్తున్నారని అన్నారు. వారిలో అత్యధికంగా దళితులు, బలహీన వర్గాలకు చెందిన పేదలే ఉన్నారని అన్నారు. అయినా పర్మినెంట్‌కు నోచుకోలేదని అన్నారు. గ్రామపంచాయతీలలో అవసరాల మేరకు అదనంగా కార్మికులను నియమించి వారికి వేతనాలు చెల్లించట్లేదన్నారు. దీంతో వారు అర్థాకలితో, అప్పులు తెచ్చు కొని జీవిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఉన్న ప్పుడు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 34 రోజులు పాటు సమ్మె నిర్వ హించిన సందర్భంలో గ్రామపంచాయతీ కార్మికులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ పథకం, రూ.10వేలు దహన ఖర్చులకు ఇస్తామని సర్క్యులర్ విడుదల చేసిందన్నారు. కానీ అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాలు కాసు మాధవి, జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి,జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య, సింగారం బాబు, జన్ను ప్రకాశ్, అశోక్, ఈదునూరి సాయిలు, అందే విజయ్, రాజు, రామచందర్, రాజేందర్, లక్ష్మణ్, ఉస్మాన్, మౌనిక, పద్మ, హైమ తదితరులు పాల్గొన్నారు.



సహకరించిన వానందరికీ కృతజ్ఞతలు

● ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఐదేండ్లలో తనకు సహకరించిన అధికారులు, కార్యాలయ సిబ్బంది, అందరికి ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి కతజ్ఞతలు తెలిపారు. బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో ఆర్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ఐదేండ్లలో జరిగిన సర్వసభ్య సమావేశాల్లో ప్రజా సంక్షేమం కోసం అధికారులు, సంబంధిత శాఖలపై ఒత్తిడి తెచ్చినట్టు చెప్పారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో ఎంపీటీసీ ఆలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ పిచ్చి కుక్కలు, కోతుల బెడద నివారణకు కృషి చేయాలని అన్నారు. ఇందుకు సభ్యులందరూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. నీటిపారుదల శాఖ సమీక్ష సమావేశంలో పలువురు ఎంపీటీసీలు మాట్లాడారు. ప్రతి జాతరకు లక్నవరం విడుదల చేయడం వల్ల సాగును కోల్పోతున్నామని అన్నారు. లక్నవరం చెరువు నుండి ప్రతి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు నీటిని విడుదల చేస్తున్నందున చెరువు మరమ్మత్తుల కోసం మేడారం జాతర ఆదాయంలో లక్నావరం చెరువుకు వాటా కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. విద్యాశాఖ సమీక్షలో ఎంఈఓ గొంది దివాకర్ మాట్లాడారు. విద్యార్థుల సంఖ్యను పెంచడంలో బడిబాట తదితర కార్యక్రమాలను నిర్వహించి సఫలీకతం అయినట్లు తెలిపారు. జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు మాట్లాడుతూ.. తనకు సహకరించిన అందరకి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, ఎంపీటీసీలు ఏడుకొండలు, చాపల ఉమాదేవి, ధరావత్ పూర్ణ, వెలిశాల స్వరూప, కో ఆప్షన్ సభ్యుడు ఎండి బాబర్, ఏఈలు అజిత్ కుమార్, హారిక, నరసయ్య, దేవ్‌సింగ్, సయ్యద్ హర్షద్, ఉపేందర్ రెడ్డి, క్రాంతి కుమార్, ఎంపీఓ సాజిదా బేగం, ఏపీఓ ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలి

టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు

నవతెలంగాణ - పర్వతగిరి

గ్రామీణ ప్రాంత వ్యవసాయ రంగాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని టీపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు సూచించారు. వర్ధన్నపేటలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ఎక్కడో పట్టణాల్లో నగరాల్లో మల్టీప్లెక్స్, కాంప్లెక్సు ,కమర్షియల్ భవనాలు కట్టకుండా వ్యవసాయ రంగాన్నే ఎంచుకున్నానని స్పష్టం చేశారు. వ్యవసాయం చేసుకుంటూ న్యాయవాద వత్తిని కొనసాగిస్తున్నానని తెలిపారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట గ్రామపంచాయతీ పరిధి సారలమ్మ గుత్తి కోయ గూడెంలో బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. బాలల పరిరక్షణ విభాగం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని బయ్యక్కపేట గ్రామంలోని సారలమ్మ గుత్తి కోయ గుంపులో ఓ బాలికకు వివాహం జరుగుతుందని సమాచారం అందుకున్న ఐసిడిఎస్, బాలల పరిరక్షణ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. సంఘటన స్థలానికి చేరుకొని అధికారులు గ్రామ పెద్దల సమక్షంలో ఇరువర్గాలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేస్తే కఠిన గారాగార శిక్ష పడుతుందని అవగాహన కల్పించారు. వారి ఇరువురి కుటుంబాలతో పెళ్లి చేయమని లిఖితపూర్వకంగా రాయించారు. ఆ బాలికను సిడబ్ల్యూ వారి ముందు హాజరు పరిచి వారి ఆదేశాల మేరకు బాలసదనం ములుగులో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు వివాహం చేస్తే చర్యలకు శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఆర్ఐ రాజు, డీసీపీయూ సిబ్బంది, ఎల్సిపిఓ సంజీవ, సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ లైన్ సిబ్బంది సూపర్వైజర్ విక్రమ్, కౌన్సిలర్ రజిని, పోలీస్ అధికారి సాంబయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గుత్తి కోయ గుంపు పెద్దమనిషి దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

● మలేరియా, టీబీ, ఎయిడ్స్ జిల్లా అధికారి పోరిక రవీందర్

నవతెలంగాణ -తాడ్వాయి

డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మలేరియా, టీబీ, ఎయిడ్స్, బ్లడ్ బ్యాంక్ జిల్లా అధికారి డాక్టర్ పోరిక రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని మొండాలతోగు, కొండాయి గుత్తిగోయ ఆదివాసీ గూడాలను సందర్శించి పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న ఇండోర్ స్ప్రేని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. వైద్య సిబ్బంది వారి పరిధి గ్రామాలను నెలలో ఆరు పర్యాయాలు సందర్శించాలన్నారు. నీటినిల్వలు లేకుండా తగిన చర్యలు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. దోమతెరల వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ స్వాతి, డీపీఎంఓ సంజీవరావు, హెల్త్ సూపర్వైజర్ లువంగేటి మోహన్ రెడ్డి, ఖలీల్, ఎఎన్ఎంలు అల్లెం మంగ, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, ఇందుకు అందరి సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమశాఖ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ, ఏఎస్పీ మహేష్ బాబా సాహెబ్ గీతే,తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభవాలపై విస్తతంగా ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, పోస్టర్లను ఆవిష్కరించారు. డ్రగ్స్ ను అరికట్టడంలో ప్రభుత్వానికి ప్రజలు సహకరిం చాలన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో రోజువారి పరిశీలన చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందని గుర్తు చేశారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు అనుమానం వస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ శభరిష్ మాట్లాడుతూ... మత్తుపదార్థాలవిక్రయం, వాడకందారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. అదనపు ఎస్పీ సదానందం, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణ లత లెనిన, డీఎంహెచ్ఓ అప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు : డాక్టర్ జ్యోతి



ఖానాపురం : యువత మాదకద్రవ్యాలకు బానిస కావొద్దని మండల వైద్యాధికారి డాక్టర్ జ్యోతి అన్నారు. బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. మాదకద్రవ్యాలను వినియోగం పట్ల వచ్చే అనారోగ్య సమ స్యలపై వివరించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగానికి, డ్రగ్స్ వాడకానికి వ్య తిరేకంగా జరుగుతున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పల్లె డాక్టర్ సునీత, హెల్త్ సూపర్వైజర్,రామలింగయ్య, హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి, ఏఎన్ఎంలు సునీత, ప్రతిభ, భార్గవి, తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత అప్రమత్తంగా ఉండాలి : మండల వైద్యాధికారి సరోజ



చెన్నారావుపేట : మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి సరోజ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. అలాగే గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల న్నారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.No. 4802 of 2022

Between:-
Pokkula Kumaraswamy .....*Plaintiff.*
And
Pendota Nagesh .....*Defendant.*
To
Pendota Nagesh, S/o: Krishna Murthy, age: 36years, Occu: Business, Proprietor, Mukta Jewellers, Main road, Rangasaipet, Warangal, R/o: H.No. 19-1-32/1, Rangasaipet, Warangal.

NOTICE

The plaintiff filed the afore mentioned original suit for recovery of money of 1,71,600-00 against you and to award pendentilite interest @24% per annum and costs of the suit and the said original suit is posted on 12-7-2024 for your appearance.

Please take notice that, you shall appear either in person or through advocate on 12-7-2024 at 10:30 A.M before the Hon'ble Principal Junior Civil Judge, at Hanumakonda, failing which, the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
A. LAXMINARAYANA REDDY
Advocate
H.No.1-7-693,
Subedari,Hanamkonda.
Dated:26-6-2024

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.No. 4918 of 2022

Between:-
Malothu Ramulu .....*Plaintiff.*
And
Vuppula Vimala and another .....*Defendants*

NOTICE

Defondant (1) Vuppula Vimala W/o: Rajendra prasad R/o: H.No:13-2-166 Matwada Warangal Town& Dist.

Defendant (2) Vuppula Rajendra prasad S/o: Rajeshwar Age: 47 years, Occ: Business, H.No: 13-2-166 Warangal, Matwada Warangal Town & Dist

పైన తెలిపిన Plaintiff Defendant 1,2 మీపై మనీ రికవరీ సూట్ పైన తెలిపిన కోర్టు వారి నందు దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కోరకు ది:10-07-2024 న దావా యున్నది మీరు ఆ రోజున స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా ది: 10-07-2024 న ఉ॥గం॥ 10:30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేనియెడల మీకేసు మీపరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి అనుమతితో //

బుర్ర సుధాకర్ గౌడ్
అడ్వకేట్
హన్మకొండ
సెల్: 9866204858

విద్యాభివద్ధికి కృషి చేయాలన్నదే సంకల్పం

● బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొబ్బ విజయ్ రెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రతి సంవత్సరం నిరంతరాయంగా విద్యాభివద్ధికి కృషి చేయాలన్నదే బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్ బొబ్బ విజయ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపల్లెగూడెం గ్రామంలో ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థులకు రూ.లక్ష50వేల విలువైన పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, కంపాస్ బాక్సులు డ్రెస్సులు, షూస్, సాక్స్, బైతో సహా విద్యార్థులకు అవసరమైన పూర్తిస్థాయి సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ విజయ్ రెడ్డి మాట్లాడుతూ... తాము విద్యార్థి దశలో విద్యాభ్యాసం కోసం అనేక కష్టాలను అనుభవించామని, అలాంటి పరిస్థితులు నేటి విద్యార్థులకు ఉండకూడదనే ఉద్దేశ్యంతో 15 సంవత్సరాలుగా ఈ పాఠశాల విద్యార్థులకు ప్రతి విద్యా సంవత్సరంలోనూ పూర్తిస్థాయిలో విద్యాసామాగ్రి, దుస్తులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో పాఠశాలకు క్రీడా సామాగ్రితో పాటు గ్రామానికి తాగునీటి సౌకర్యం కోసం మినరల్ వాటర్ ప్లాంట్, దేవాలయాల అభివద్ధికి ఆర్థిక సహాయం అందించినట్లు గుర్తు చేశారు. భవిష్యత్‌లో పాఠశాలకు, గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మాట్లాడారు. సమాజ సేవ కోసమే ట్రస్టు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి తిరుపతయ్య ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీరాములు కార్యదర్శి సాంబమూర్తి గ్రామస్తులు కట్ల జనార్దన్ రెడ్డి, సామ చిట్టిబాబు, భూక్యా రాజు ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేయూ సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేస్తా : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ఓటు వేసి గెలిపించిన విద్యార్థులకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

కాకతీయయూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. కేయూ లైబ్రరీ వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు మల్లన్నను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో తనకు ఓటువేసి గెలిపించిన ప్రతి ఒక్క విద్యార్థి నిరుద్యోగులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ లోని టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీల భర్తీ గురించి కూడా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే నోటిఫికేషన్ విడుదల తీసే దిశగా కృషి చేస్తానని విద్యార్థులు, నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ వీరన్ననాయక్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ గజ్జల మల్లేష్, కేయూ జేఏసీ నాయకులు డాక్టర్ మంద వీరస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అలవల కార్తీక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సురాసి కృష్ణ, డాక్టర్ తీగల ప్రేమ్‌కుమార్, మట్టెడ కుమార్, మేడారం సుధాకర్, నరేష్ గౌడ్, బండిశీను, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా వినయ్‌కుమార్, కేయూ విద్యార్థినాయకులు బొట్ల మనోహర్, ఆర్శిగంటి నాగరాజు, మహమ్మద్ పాషా, అజ్మీర సునీల్ నాయక్, సంఘాల వర్షిత్, సాకేత్, తదితరులు పాల్గొన్నారు.

యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ వ్యసనం

- మాదక ద్రవ్యాల రవాణాఅడ్డుకట్టకు సమిష్టి కృషి
- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



నవతెలంగాణ-సుబేదారి

మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత భవిత నిర్వీర్యం అవుతుందని అదనపు కలెక్టర్ రాధికగుప్తా అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం ,అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా మహిళలు పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం అదాలత్ ట్రాఫిక్ కూడలిలో నిర్వహించారు. 'మత్తు పదార్థాల దుర్వినియోగం-పర్యవసానాలు'పై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టరెట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ నేడు మాదకద్రవ్యాలు చాక్లెట్ బిస్కట్ రూపంలో పాఠశాల కళాశాల సమీపంలోని షాపుల్లో అమ్ముతున్నట్లు ఇటీవల అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని వీటిపట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను అప్రమత్తం చేయాలని అన్నారు.

అడిషనల్ డిసిపి రవి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణాపై పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉన్నదని, మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీస్ శాఖకు తెలియచేయాలని టాస్క్ ఫోర్స్, నార్కోటిక్ విభాగం చర్యలు తీసుకుంటారని అన్నారు. డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ బి సాంబశివ రావు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లా యాక్షన్ ప్లాన్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులను ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రతి కార్యక్రమంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు ఈ వి శ్రీనివాసరావు, డీసీపీ సురేష్, జిల్లా ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ అధికారి చంద్రశేఖర్, ఎసిపిలు కొత్త దేవేందర్‌రెడ్డి, తిరుమల్‌రావు, నందిరాం నాయక్, సీఐలు దుర్గా భవాని, సత్యనారాయణ, డి.సురేష్, రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యాకుబ్ పాషా, అశోక్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేసి, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

పాల్సన్ రాజ్ ఆశీర్వచనం అందుకున్న ఎమ్మెల్సీ



నవతెలంగాణ-ధర్మసాగర్

రేవరేండ్ పాల్సన్‌రాజ్‌తో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రత్యేక ఆశీర్వాదా న్ని తీసుకున్నారు. బుధవారం మండలంలోని కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరంలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న సందర్భంగా ఆయనను ప్రేమపూర్వకంగా కలుసుకొని ప్రత్యేక ప్రార్థనలతో ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఉండగా విజయం సాధించేందుకు పాల్సన్‌రాజ్, ప్రకాష్‌రెడ్డిలతో ప్రత్యేక ప్రార్థన చేయడం జరిగిందని గుర్తు చేశారు. నేడు వారి ఆశీర్వాదాలకు అను గుణంగా నామీద నమ్మకముతో ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలుపును అం దించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రులకు సం బంధించిన విషయాలలో నావంతు సహాయ సహ కారాలను అందిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భం గా తెలిపారు. కార్యక్రమంలో ఇర్మియ, పట్టభద్రులు విశ్వాసులు పాల్గొన్నారు.

జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 25న హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో వివిధ రంగాలలో సేవలందించిన ప్రముఖులకు జాతీయ పురస్కారాలు అందించనున్నట్లు అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్. మాచవరం గౌరీ శంకర్ తెలిపారు. వివిధ రంగాలను ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్థాయిలో అవార్డుల కార్యక్రమం నిర్వహించి వివిధ రంగాలలో సేవ చేసిన పలువురుని గౌరవంగా సన్మానించుకుంటున్నామన్నారు. ఆగస్టు 25న రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో అవార్డు పొందాలనుకునేవారు ఆగస్టు 20 వరకు 9985275385, 7382592852 నెంబర్లపై సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. ముఖ్యంగా జాతీయ నవస్ఫూర్తి, నవ కీర్తి, లెజెండరీ, స్వర్ణ నంది, మహానంది, ఐరావతం, కామధేను, స్వర్ణకంకనం, మయూరి, లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డులు అందించనున్నట్లు తెలిపారు. సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపద, మిమిక్రీ, అవధానం, విద్య వైద్యం, ఇంద్రజాలం, ముఖా అభినయం, భజన, హరికథ, ఒగ్గు కథ, రంగస్థలం కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగ లాంటి రంగాలలో సేవ చేసిన వాళ్ళు దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో బట్టు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీకి ఆమోదం హర్షణీయం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

క్యాబినెట్ సమావేశంలో రైతులకు పంట రుణాలను రూ.2 లక్షల రుణ మాఫీ ప్రకటన చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వాలు మాటలకే పరిమితమై, రైతులను నిలువు దోపిడీ చేసినట్లుగా వ్యవహరించారన్నారు.

దండోరా రజతోత్సవాలు కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మాదిగ దండోరా రజతోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కూడలిలో దండోరా రజతోత్సవాల కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న మాదిగ ఆవిష్కరించారు. జూలై 7న ఆదివారం రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే దండోరా రజతోత్సవాలకు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలిమేర బాలస్వామి, హన్మకొండ జిల్లా కన్వీనర్ గంగారపు సుమన్, గంగారపు యశ్వంత్, చిలుక రాజేష్, బక్కరాజు, రేణిగుంట్ల సాంబయ్య, కడారి రాజారాం, సాతూరి రాజమౌళి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలకై కలెక్టరేట్ ముందు జీపీ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-సుబేదారి

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా ప్రధాన రాగుల రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు ఒక్కో గ్రామ పంచాయతీలో మూడు నెలల నుండి 12 నెలల వరకు జీతాలు బకాయి ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్నామని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు విడుదల చేయాల్సిన నిధులలో జాప్యం వల్లే జీతాలు ఆగుతున్నాయని కింది స్థాయి అధికారులు చెబుతున్నప్పటికీ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేవిధానం ఉండాలి కానీ కొన్ని గ్రామాల్లో కార్మికులకు వేతనాలు చెల్లించి మరికొన్ని గ్రామ పంచాయతీల్లో చెల్లించక పోవడం ఎంతవరకు సమంజసమన్నారు.

సమస్యను వెంటనే కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని, లేనట్లయితే ఛలో ప్రజాభవన్, హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ వారాంతపు, పండగ సెలవులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు కల్పించాలని, తదితర సమస్యలను దశలవారీగా పరిష్కారం చేయకపోతే, కార్మికులు మరో సమ్మె పోరాటానికి వెనుకాడరని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చాగంటి వెంకన్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గబ్బెట యాకయ్య, పల్లెరామన్న, ఎండి.షబ్బీర్, బి.గట్టయ్య, డి.రాము లతోపాటు జిల్లాలోని గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ పుప్పాల శ్రీనివాస్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాన్ని నడపాలని డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఎస్ఆర్ యూనివర్సిటీ వరంగల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ రెగ్యులేషన్ అవేర్నెస్ కార్యక్రమాన్ని మంగళవారం ఎస్సార్ విశ్వవిద్యాలయం రిజిష్టర్ అర్చనరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్‌నిబంధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు సేఫ్టీ నియమాలు, హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడపరాదని, 18 ఏళ్ల లోపు వారు వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ చేసేటప్పుడు స్వయం నియంత్రణ పాటించడంపై తదితర విషయాలపై విద్యార్థులకు వివరించారు.

అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ పుప్పాల శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా ఎక్కువ మంది యువ కులు ఎక్కువరద్దీ ఉన్న ప్రధాన రహదారులపై బైక్ రైడింగ్‌తోపాటు వికృత విన్యాసాలు చేయడం, అధిక శబ్దకాలుష్యం చేస్తూ తోటి వాహనదారుల ప్రాణాలు పోవడానికి కారణం అవ్వడమే కాకుండా ఎంతోమంది అచేతనావస్థలో దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఇలాంటి విన్యాసాలు, బైక్ రైడింగ్ లు చట్ట విరుద్ధమని నిడందనలు అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్‌గెస్టులు డాక్టర్ ఎవివి సుధాకర్, విద్యార్థి వెల్ఫేర్ డీన్, ఎస్ఆర్ యూనివర్సిటీ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రవీందర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డాక్టర్ ఎం.ఎ.శుక్రు, ఎంవీఐ బి.కిశోర్‌బాబు, ట్రాఫిక్ ఎస్సై మనోజ్ రెడ్డి, వేణు, ఎ.నవీన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి





నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్క ళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నెల రోజులుగా నిత్యావసర వస్తువులధరలు ఆకాశాన్నంటినా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యులకు మోయలేని భారంగా మారిందని అన్నారు. ప్రస్తుతం కూరగాయల ధరలు కూడా ఆకాశాన్నంటాయని, టమాట, పచ్చిమిర్చి కిలో రూ.100కు చేరుకున్నాయని అన్నారు. ఉల్లిగడ్డ కిలోరూ.50కి చేరుకుందని, గడిచిన నెల రోజులలోనే ధరలు అమాంతం పెరిగినా పాలకులు చోద్యం చూస్తున్నారన్నారు. పేదలు, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో లేకుండా ధరలుపెరిగినా కేంద్ర ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరరావడం లేదు కానీ మార్కెట్‌లో కూరగాయల ధరలు మండిపోతున్నాయని అన్నారు.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు కఠిన చట్టాలను రూపొందించి బ్లాక్ మార్కెట్ దారులను,దళారులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తు న ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్య దర్శి మద్దెలఎల్లేష్, కొట్టెపాక రవి, రాసమల్ల దీనా, కామెర వెంకటరమణ, కండె నర్సయ్య, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : దేశభక్తి ముసుగులో దేశద్రోహం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి పిలుపునిచ్చారు. నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో బుధవారం సిపిఐ మండల అధ్యక్షుడు బత్తిని సదానందం ఆధ్వర్యంలో గుడిసె వాసులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టగా, ముఖ్యఅతిథిగా బిక్షపతి పాల్గొని ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ సుభాషినికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు ఎండి ఉస్మాన్, భోగి రమేష్, సముద్రాల రవి, ముంద్రాతి రమేష్, నిమ్మల సుగుణ, కుమార్, సునీత పాల్గొన్నారు.

ఆత్మకూరు : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక సీఐ క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు మత్తులో దొంగతనాలు, దోపిడీలు, అత్యాచారాలకు, పాల్పడుతూ భవిష్యత్తు అంధకారమవుతుందని నిండు జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. మీరు జీవితాలు నాశనం చేసుకుంటూ మీ తల్లిదండ్రులకు తీవ్రమైన కడుపుకోత మిగిల్చి వారైతే అన్నారు. అందుకే విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టిసారించి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తెచ్చి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎంలుచ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సుబేదారి : మాదక ద్రవ్యాల దుర్వినియో గంతో యువత భవిత నిర్వీర్యం అవుతందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. బుధవారం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా మహిళలు పిల్లలు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగం పర్యవసానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగము అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కనకయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా కార్మికులకు రూ.26వేల వేతనం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి ఇప్పలయ్య



నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

మలేరియా కార్మికులకు వేతనాలు రూ.26వేలకు పెంచి చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న గురువారం కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి. ఉప్పలయ్య పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో మలేరియా కార్మికుల సమావేశంలో ఉప్పలయ్య మాట్లాడుతూ నూతన పిఆర్సీలో రూ.26వేలు కనీస వేతనాలు నిర్ణయించాలని, మలేరియా విభాగం ఉద్యోగులను సీజనల్ కార్మికులుగా పరిగణిస్తూ అతి తక్కువ వేతనం ఇస్తున్నారని ఇతరులతో సమానంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ కార్మికులకు కేటగిరీల వారిగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వార్డు కార్యాలయం ముందు ధర్నా మలేరియా విభాగం ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, రాజేష్ ఖన్నా, ఎల్లేష్, మలేరియా కార్మికులు పాల్గొన్నారు.

ఖుస్రుపాషాను కలిసిన ఎమ్మెల్సీ మల్లన్న



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన గెలుపుకు కారణమైన ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుకునే క్రమంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్, వరంగల్ కాజీపేట దర్గా పీఠాధిపతి హజరత్ ఖుస్రుపాషాను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిసి ముస్లీం ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ ముస్లిం ఓటర్ల తరపున హజరత్ కుస్రుడ పాషా మల్లన్నకు స్వాగతం పలికి పవిత్ర దర్గాలోనికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి భక్తి అర్‌బాబా (జానశీన్) 62వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ 48 డివిజన్ మాజీ కార్పొరేటర్ అబూబకర్, జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ హనుమకొండ మీర్జా అజీజ్ బేగ్, డిస్ట్రిక్ట్ మైనారిటీ ప్రెసిడెంట్ వరంగల్ అయూబ్, అడ్వకేట్ ముదస్సిర్ తన్వీర్, డివిజన్ ప్రెసిడెంట్ సింగారపు రవి, కాసిం ఖాన్ బియబాని తదితరులు పాల్గొన్నారు.

గీర్దావర్‌పై అనుచిత వ్యాఖ్యలను ట్రెంగ ఖండన

నవతెలంగాణ-సుబేదారి

గిర్దావర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ట్రెంగ సంఘం తరపున రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపట్టామని రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలో గల బాలానగర్ మండల గిర్దవర్ వెంకట్ రెడ్డి గత ఆదివారం జూన్23న తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ ఫైల్స్ త్వరిత గతిన పూర్తి చేసేందుకు విశ్రాంత నాయబ్ తహసీల్దార్ సహాయంతో ఫైల్స్ తయారు చేస్తుండగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆకస్మికంగా కార్యాలయంలో చొరబడి గీర్దవర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి అంతటితో ఆగకుండా సస్పెండ్ చేయించారని అన్నారు. దినికి నిరసనగా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) సంఘం తరపున రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో రెవెన్యూ ఉద్యోగులు రెండవ రోజు నిరసన కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు కొండమల్ల రవి, మండల గిర్దవర్ చెన్నమల్లస్వామి, జూనియర్ అసిస్టెంట్స్ రాజు, శోభ, రికార్డు అసిస్టెంట్స్ శివకోటి, శ్రీను, శీలం రాజు, అటెండర్స్, నర్సయ్య , నర్సయ్య, మొగిలి లు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల రక్షణకు కృషి చేయాలి



నవతెలంగాణ-పరకాల

ప్రభుత్వ విద్యాసంస్థల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంతోష్‌కుమార్ అన్నారు. బుధవారం డిగ్రీ కళాశాల అధ్యాపక సీనియర్ విద్యార్థుల బృందంతో అడ్మిషన్ల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 26 వరకు డిగ్రీ అడ్మిషన్లను దోస్తు ఆన్లైన్ ద్వారా విద్యార్థులు అడ్మిషన్లు పొందవచ్చని అందుకు సమాచారం కొరకు 9573 9564 12 నంబర్ గల ఫోన్ తో సమాచారం తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటలు సాగుచేసుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అంతర్ పంటలు వేసుకోవడం వల్ల అధిక లాభాలను సాధించవచ్చని, బీసీఐ ప్రాజెక్ట్ మేనేజర్ మహేందర్ అన్నారు. డబ్ల్యూ డబ్ల్యూఎఫ్ బిసిఐ నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో, రీజనరేటివ్ అగ్రికల్చర్ లో భాగంగా ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామంలో నవధాన్యాలతో ,సేంద్రియ ఎరువు తయారు చేసుకోవడంలో, మెలుకువలను ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీఐ క్షేత్ర సిబ్బంది లత, రఘు,మోహన్,రమేష్, శ్రీనివాస్, రాజేందర్,మౌనిక,సౌజన్య, రాకేష్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి : ఏసీపీ





నవతెలంగాణ-పరకాల

మాదకద్రవ్యాలకు,మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఏసీపీ కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం సీఐ రవిరాజు ఆ ధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ కూడలి సెంటర్ వరకు యాంటీ డ్రగ్స్ ర్యాలీ కార్యక్రమాన్ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి కిషోర్ కుమార్ పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడుతూ చెడు అలవాట్లకు, మద్యానికి ఎప్పుడైతే యువత బానిస అవుతుందో వారి బంగారు భవిష్యత్తు నాశనమైనట్లే నని అయి నట్లే అని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మంచి సలహాలను పాటిస్తూ విద్యారంగంలో రాణిస్తూ యువత మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పరకాల, శాంపేట, ఆత్మకూర్ సిఐలు, ఎంఐలు, పోలీస్ సిబ్బందితోపాటు ఎస్వీ కళాశాల అధినేత డాక్టర్ సిరికొండ శ్రీనివాసచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యడ శ్రీనివాస్, యువత పాల్గొన్నారు.

శాయంపేట : యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలని ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఎస్సై ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ప్రధాన వీధుల గుండా యాంటీ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14446, 8712371111 కు సమాచారం అందించాలని సూచించారు. జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినిలు యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com

కూలీలతో పనిచేయించని క్వారీలను రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలాలలోని పంకెన1, పంకెన2, పలిమెల2, అంబటిపల్లి 2, అంబటిపల్లి 2, అంబటిపల్లి 3, అంబటి పల్లి 4, పెద్దంపేట క్వారీలలో ఇసుకను కూలీల ద్వారా గోదావరి ఒడ్డునకు చేరవేసి కూలీల ద్వారానే రవాణా చేయించే విధంగా టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు భారీయంత్రాలతో ఇసుకను తోడి,రవాణా చేస్తున్నారని వీరి క్వారీ లీజును వెంటనే రద్దు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షులు అజ్మీర పూల్ సింగ్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట ఆదివాసి హక్కుల పోరాట సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు గొరిగే కిరణ్ కుమార్, నాయకపోడు సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య, మాల మహానాడు జిల్లా కోఆర్డినేటర్ బొబ్బిలి రాజు తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా పూల్‌సింగ్ మాట్లాడుతూ ప్రజలకు పని



కల్పించే ఉద్దేశంతో గోదావరి నదిలో ఇసుక క్వారీలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఈ క్వారీలు ఉన్న ప్రాంతంలో గిరిజనులు, ఎస్సీ, బిపిఎల్ కంటే దిగువ ఉన్న గ్రామాలైనందున క్వారీలను కూలీల ద్వారా నిర్వహిస్తే వీరికి పూర్తి స్థాయి ఉపాధి లభించే అవకాశాలున్నాయి. నిరక్షరాస్య నిరుపేద గ్రామాలలో క్వారీలను సొసైటీల నుండి అక్రమ పద్ధతులలో దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆదాయాన్ని కొల్లగొడుతూ జేసీబీ యంత్రాల ద్వారా 24 గంటలు పెద్ద మొత్తంలో గోదా వరి నుండి ఇసుకను డంపులుగా పేర్చుతున్నారన్నారు.

ప్రజలకు చిన్న పని కూడా కల్పించకుండా స్థానిక దళారులను దరి చేర్చుకొని క్వారీలు దర్జాగా నడుపుకుంటున్నారని కలెక్టర్ కు వివరించారు. గిరిజన, ఎస్సీ, బీసీలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ ప్రజలకు న్యాయం చేయాలని, వీలుగానిపక్షంలో సమగ్ర విచారణ జరిపి క్వారీలను రద్దు పరచాలని ప్రజా సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు విజ్ఞప్తి చేశారు.

తరుగు పేరుతో 24 క్వింటాళ్ల ధాన్యం కోత

- న్యాయం చేయాలని రైతు మల్లయ్య వేడుకోలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



రైతులు ఆరుగాలం కష్టపడి, ఎంతో శ్రమకోర్చి పండించిన వరి దాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుందామంటే కొనుగోలు నిర్వాహకులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై తరుగు పేరిట భారీగా కోతవిధిస్తూ నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే మండలంలోని కొయ్యుర్ గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి మల్లయ్య అనే రైతు ఈ రబి సీజన్ పండించిన 543 దాన్యం బస్తాల ధాన్యాన్ని డీసిఎంఎస్ ఆధ్వర్యంలో కొయ్యుర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మూడుదఫాలుగా విక్రయించినట్లుగా తెలిపాడు. అయితే కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు రమేష్‌రెడ్డి 40 కిలోల బస్తాకు 3 నుంచి 5 కిలోల చొప్పున తరుగు పేరిట రైస్ మిల్లర్లతో కుమ్మకై కోత విధించి భారీగా దోపిడీకి పాల్పడిననట్లుగా బాధిత రైతు ఆవేదన వ్యక్తంచేశాడు. కల్లంలో ధాన్యం తూకం వేసినప్పుడు రాసిన ట్రక్‌షీట్‌కు కటింగ్ తరువాత చూపిన ట్రక్ షీట్‌కు పొంతన లేదని, రైస్ మిల్లు వద్ద కోత విధించినట్లుగా ఆన్‌లైన్‌లో పొందుపరిచిన పూర్తిడాటా నిర్వహకుడిని నిలదీస్తే పొంతన లేని సమాధానం చెప్పడమేకాక నీకు దిక్కున్న చోట చెప్పుకొని అంటుంన్నట్లుగా బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. తరుగు పేరిట 20 క్వింటాళ్ళ ధాన్యం దోపిడీకి గురికావడంతో తనకు రూ.40వేల వరకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధించిన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని, నిర్వాహకుడి దోపిడిపై పూర్తి విచారణ చేపడితే భారీగా అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని బాధిత రైతు వాపోతున్నాడు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ ఉంటుందని ఆ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. కాటారం మండలంలోని దామెరకుంటకు చెందిన బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్త కనుకుట్ల సమ్మయ్యమహాముత్తారం మండలంలోని బోర్లగూడెంకు చెందిన గంధ్ర కిషన్‌రావులు ప్రమాదంలో మరణించగ బీఆర్ఎస్ సభ్యత్వ ప్రమాద భీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన చెక్కులను కేటీఆర్ ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చెక్కులను బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు.

అర్హులైకే డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అర్హులైన పేదలకే డబుల్ బెడ్ రూములు కేటాయించాలని ఎమ్మార్పీ ఎస్ టీఎస్ నాయకులు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి శాలువాతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించి జిల్లాలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణికుంట్ల మహేష్, మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని భాస్కర్‌గడ్డలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌ల అవకతవకలు జరిగాయని ఆరోపించారు. అధికారులు ప్రజాప్రతినిధులు కుమ్మక్కై, అంగ, అర్ధ బలం ఉన్నవారికే డబుల్ బెడ్‌రూమ్‌లను అమ్ముకుంటున్నారనీ ఆరోపించారు. నిజమైన అర్హులకు తీవ్రస్థాయిలో నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట నర్సయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపెల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్‌లు పాల్గొన్నారు.

నూతన విద్యావిధానంపై అంగన్‌వాడీలకు శిక్షణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో నూతన విద్యా విధానంపై బుధవారం అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ సులభతరమైన విద్యాబోధనకు ఆటపాటలతో కూడిన ప్రత్యేక విద్యను బోధిస్తారని ఇందులో భాగంగా మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో రోజువారి కార్నర్స్ ఏర్పాటుచేసి తరగతి గదుల వాతావరణంతోపాటు సిలబస్ ప్రకారం గత పాటలు సృజనాత్మకతతో కూడిన విద్య బోధనపై గ్రూప్ చార్ట్స్ ద్వారా ప్రదర్శన ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాధిక సూపర్వైజర్ మమత, అరుణ, రమ, శివరాణి, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో దోస్త్ కార్యక్రమంలో భాగంగా ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ బుధవారం పేర్కొన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు గతంలో ఎందరో పేద విద్యార్థులకు అత్యుత్తమమైన ఉన్నత విద్యనుఅందించామని దీంతో ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించి స్థిరపడ్డారని తెలిపారు ఇంటర్ పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెద్దంపేటలో వైద్యాధికారుల పర్యటన

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని పెద్దంపేట గ్రామంలో అంబటిపల్లి పిహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రామారావు అధ్వర్యంలో వైద్య సిబ్బంది బుధవారం ఎస్సీ కాలనీ సందర్శించి గ్రామ ప్రజలకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు బ్లడ్ స్మియర్ శాంపిల్స్, ఆర్‌డిటి టెస్టులు చేయగా అని నెగటివ్ వచ్చాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శి సమాచారంతో గ్రామంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ ప్రతివారు కాచిచల్లార్చి వడపోసిన నీటిని మా త్రమే తాగాలని ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినట్లయితే సమీపంలోని పీహెచ్‌సీ కి వచ్చి ఉచితపరీక్షలు చేసుకొవాలన్నారు. పెద్దంపేట గ్రామంలో 27 న మెడికల్ క్యాంపు నిర్వహిస్తారని వివరించారు.

ఈ కార్యక్రమంలో మురళీధర్ రెడ్డి హెచ్ఈఓ మాశుక్ అలీ హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



సికిల్ సెల్ అనీమియా, తీవ్ర, అతితీవ్ర పోషణ లోపాన్ని అధిగమించి ఆరోగ్య వంతమైన సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సికెల్ సెల్ అనీమియా, తీవ్ర,అతితీవ్ర పోషణ లోపాన్ని అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలపై మహిళా శిశు సంక్షేమ, వైద్యఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19 నుండి జూలై 3 వరకు సికెల్‌సెల్ అనీమియా బాధితులను గుర్తిం చేందుకు స్క్రీనింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో మొదటి, రెండు దశల్లో నిర్వహించిన వైద్య పరీక్షలో 24 మందిని గుర్తించామన్నారు. మూడవ దశలో 441పాఠశాలల్లో స్క్రీనింగ్ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 326 పాఠశాలల్లోని 262 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించామని, ముగ్గురు విద్యార్థులకు సికిల్‌సెల్ అనీమియా లక్షణాలున్నాయని అన్నారు. ప్రతినెలా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎత్తు, బరువు పరిశీలిస్తూ పోర్టల్‌లో నమోదు చేస్తున్నామని ఆ జాబితా ఆధారంగా నిరంతర పర్యవేక్షణతో పోషణ లోపాన్ని అధిగమిం చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రం వారిగా తీవ్ర, అతితీవ్ర పోషణ లోపాలున్న చిన్నారుల నివేదికలు అందచేయాలని సూచించారు. హిమోగ్లోబిన్, రక్తహీనత వల్ల, తల్లిదం డ్రులు ఇద్దరూ సికెల్ సెల్ అనీమియా బాధితులైతే సంక్రమణ ద్వారా పిల్లలు వ్యాధికి గురవుతున్నారని అలాంటి వ్యక్తులు వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు, వైద్య సేవలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

సికిల్ సెల్ అనిమియా నిర్మూలనకు 0-40 సంవత్సరాల వయస్సు వారిని లక్ష్యంగా చేసుకుని అవగాహన కార్యక్రమాలు, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సికిల్ సెల్ అనీమియా వైద్య పరీక్షలు నిర్వహణకు 2700 ర్యాపిడ్ కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యాధి సోకిన వారిలో రక్తహీనత, దీర్ఘకాల కామెర్లు కీళ్ళ, ఛాతి, నడుము వద్ద తీవ్రమైన నొప్పులు, చేతులు మరియు కాళ్ళ వాపు,యుక్తవయసు లేదా పెరుగుదలలో జా ప్యం, తరచుగా ఇన్ఫెక్షన్లు, దృష్టి సమస్యలు సంభ విస్తాయని ఆయన పేర్కొన్నారు.

సికిల్‌సెల్ వ్యాధిని సమూలంగా తొలగించాలనే లక్ష్యంతో చేస్తున్న ఈ ప్రయత్నంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరావు, డిపిఓ నారాయణ రావు, బిసి సంక్షేమ అధికారి శైలజలు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు వయోవద్దులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలిని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్వహించి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. మాదక ద్రవ్యాలు అలవాటు వల్ల అవయవాలు దెబ్బ తిని ఆరోగ్యం దెబ్బతిని కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు మానసికంగా కంగిపోతానికి, నాడీ వ్యవస్థ మొత్తం దెబ్బతిని ఆరోగ్యం క్షీణించి పోతుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని మత్తు పదార్థాలు అలవాటు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం మత్తు పదార్థాలపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని విద్యార్థి దశ నుంచి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీన అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల వినియాగం అలవాటు ఉన్న వ్యక్తుల సమాచారం పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖల సిబ్బందికి తెలియ చేయాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యముగా ఉంచుతామని తెలిపారు.

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని యువత, విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల మానసిక స్థితి సరిగాలేక నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాలలో కొందరు వ్యక్తులు డబ్బు సంపాదన ధ్యేయంగా యువతకు మత్తుపదార్థాలు చాక్లెట్ల తదితర తినుబందారాల రూపంలో అల వాటు చేస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలీస్ శాఖ తరపున నిత్యం గంజాయి ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులు విక్రయించే వ్యక్తులపై నిత్యం ఏదో ఒకచోట కేసులు నమోదు చేస్తూనే ఉన్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తే జరిగే అనర్థాలుపై అవగాహన కలిగి వుండాలని ఎక్కడైన గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు గాని విక్రయించే వ్యక్తులు వివరాలు జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్హార్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్ రహిత సామాజమే లక్ష్యంగా సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

- బొగ్గు బ్లాకుల వేలం వేయడాన్ని విరమించుకోవాలి
- సిపిఐ జిల్లా సమితి సభ్యులు మోట పలుకుల రమేష్
- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, బొగ్గు గనుల వేలం వేయడాన్ని వెంటనే విరమించుకోవాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు మోటపలుకుల రమేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బొగ్గు గనుల ప్రైవేటు కరణ, బ్లాకుల వేలాన్ని నిలిపివేయాలని కోరుతూ సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్, ప్రవీణ్‌లు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే 60సింగరేణి బ్లాకులను వేలం వేయడానికి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ చేయడం వల్ల అనేకమంది ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడతారన్నారు. ఉత్తర తెలంగాణకే గుండెకాయలాంటి సింగరేణి సంస్థను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. బొగ్గు గనుల ప్రైవేటు కరణ చేయనని చెప్పిన బిజెపి ప్రభుత్వం అత్యంత వేగంగా గనులను వేలం వేయడానికి సిద్ధపడిందని వివరించారు.

తెలంగాణ రాష్ట్రం నుండి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్న ప్రైవేటీకరణ అడ్డుకోవడం లేదని విమర్శించారు. బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు పరం చేస్తే సింగరేణిలో ప్రమాదంలో పడబోతుందని అన్నారు. ఇలాంటి ఎంతో మందికి జీవనోపాధిని కల్పిస్తున్న సింగరేణి సంస్థను రక్షించుకోవాలని కోరారు. సింగరేణికి నూతనగనులు రాకుంటే ఐదేళ్లలోనే సింగరేణి మూతపడే ప్రమాదం పొంచి ఉందని కేంద్ర ప్రభుత్వం వెంటనే నూతన గనులకు అనుమతులు ఇచ్చి బొగ్గుఉత్పత్తి చేసే విధంగా రాబోయే భవిష్యత్ తరాలకు ఉద్యోగులకు జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా బొగ్గుగనుల వేలాన్ని విరమించుకో కుంటే రాబోయే రోజుల్లో సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రమేష్ హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు కృతరాజ్ సతీష్,గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నేరెళ్ల జోసెఫ్, శ్రీకాంత్, ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్‌ప్రెసిడెంట్ ఎండి.ఆసిఫ్ పాషా, బ్రాంచ్ కమిటీ సభ్యులు రవికుమార్, నూకల చంద్రమౌళి, ఫిట్ సెక్రటరీలు ఎల్.శంకర్, పి.శ్రీనివాస్, దోర్నాల తిరుపతి, ఎం. రమేష్, ఎండి.కరీముల్లా తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీపీపీలో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో బుధవారం మొదటిదశ 500, రెండో దశ 600 మెగావాట్ల ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. రెండు ప్లాంట్లలో బాయిలర్ ట్యూబ్ లీకేజ్‌తో 1100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. ఇలా ఒకేసారి రెండు విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిచిపోవడం ఇదే మొదటిసారి. ఒక్కరోజు విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోతే సంస్థకు రూ.4 కోట్ల నష్టం వాటిల్లనుంది. మళ్లీ విద్యుత్ ఉత్పత్తి కొనసాగాలంటే రెండు, మూడు రోజులు పడుతుందని కే.టి.పీ.పీ అధికారులు తెలిపారు.

మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.జయరాంరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థి దశ అనేది మనిషి జీవితంలో చాల ముఖ్య పాత్ర పోషిస్తుందని, యవ్వన దశలో మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే సర్వం కోల్పోయి జీవితంలో ఇబ్బందులు పడాల్సివస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాంరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమానికి జడ్జి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి పోవొద్దని సూచించారు. డ్రగ్స్ అనేవి మొదట సరదాగా అలవాటు అయ్యి అదే వ్యసనంగా మారుతుందన్నారు. డ్రగ్స్ వాడుతున్నంతసేపు మనస్సు హాయిగా ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా చాలా ఇబ్బందులు వస్తాయన్నారు. మానసికంగ, శారీరకంగా మనిషి కృంగి పోతాడని జడ్జి అన్నారు. గంజాయిని పూర్తి స్థాయిలో అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏ సమయంలోనైనా ఎవరికైనా ఆపదవస్తే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని జడ్జి సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్‌కి వ్యతిరేకంగా జడ్జి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ప్రియాంక, కళాశాల ప్రిన్సిపాల్ సూర శ్యామ్‌ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్య , విద్యార్థులు, కళాశాల సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపాదనలు అందించాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



వైద్య సేవలకు అసరమయ్యే పరికరాలు, ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకు ప్రతి పాదనలు అందించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ 100 పడకల ఆసుపత్రి పర్యవేక్ష కులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వివిధ రకాల వైద్యసేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో సదుపాయాలు, రోగి సహాయకుల కోసం మౌలిక వసతులను హాస్పిటల్ పర్యవేక్షకులను నవీన్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సైతం ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ హాస్పిటల్‌కు ధీటుగా వైద్యసేవలు అందించేందుకు వైద్యాధికారులు కషి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వైద్య సేవలకు వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్నో సౌక ర్యాలు కల్పిస్తున్నామని, వైద్య సేవలకు ప్రజలు ప్రైవేటు హాస్పిటల్‌కు వెళ్లకుండా చూడాలని, అలాగే వందకు వంద శాతం ప్రభుత్వ హాస్పిటల్ సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 100 పడకల ఆసుపత్రి వైద్యులు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్ గోదాముల తనిఖీ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా కేంద్రంలోని ఈవీఎం, వివిపాట్ గోడౌన్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వీవీ ప్యాట్ స్లిప్పులు, అడ్రస్ టాగ్స్, థర్మల్ పేపర్స్ తొలగింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీఫ్యాట్స్ గోడౌన్ వద్ద పటిష్ట భద్రత కొనసాగించాలని సూచించారు. ఈవీఎంలు, వీవీ ఫ్యాట్ లు పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

నవతెలంగాణ-చిట్యాల

విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం వెంటనే విద్యా రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు. బుధవారం వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యారంగ సంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో రాకేష్, సాయిపాల్గొన్నారు.

ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలకేంద్రంలో ఎస్ఎంహెచ్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహాదేవపూర్ మండల కేంద్రంలో గతి కొన్నేళ్లుగా ఎస్ఎంఎస్ హాస్టల్స్ లేకపోవడం వల్ల దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు కనీసం అవకాశం లేకుండా పోతుందన్నారు. హాస్టల్స్ లేకపోవడం వల్ల దూరప్రాంతాలకు చదువుకు వెళ్లి అక్కడ ఫీజులు కట్టకలేక విద్యార్థులు చదువు మధ్యలోనే నిలిపివేస్తున్నారన్నారు. తక్షణమే సమస్యలను దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే స్పందించి మహదేవపూర్‌లో ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు అయ్యే విధంగా చూడాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాజు హెచ్చరించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మహాదేవపూర్



పది రోజుల క్రితం పిడుగుపాటుకు మృతిచెందిన పీఏసీఎస్ డైరెక్టర్ వాసం పద్మ కుటుంబ సభ్యులను మహాదేవపూర్ సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి బుధవారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పల్లెమేల ఎంపీపీ కురుసం బుచ్చక్క, నాయకులు గుండెబోయిన వెంకట స్వామి ,పీర్ల సమ్మయ్య సహకార బ్యాంకు కార్యవర్గ సభ్యులు పీర్ల శ్రీనివాస్, చిటికేసి శ్రీనివాస్ సహకార సంఘం సీఈవో రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడికొండ నరేష్



నవతెలంగాణ-బచ్చన్నపేట

వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ఢిల్లీలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్సీ కపిల వాయి దిలీప్ కుమార్, తదితరులు ఉన్నారు.

పార్లమెంట్ ముట్టడికి ఢిల్లీ బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-కొడకండ్ల

కుల మతాల చిచ్చుపెట్టి అక్రమంగా గద్దెనెక్కిన బిజెపి పార్టీ నెట్ పరీక్ష ఫలితాల లీగ్ అవ్వడానికి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రడ్డి పిలుపుమేరకు బుధవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన యువజన అధ్యక్షులు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన యువజన అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



ప్రసాద్ శర్మ సిద్ధాంతికి ఘన సన్మానం

నవతెలంగాణ-పాలకుర్తి

ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సెలెన్స్ తో పాటు జ్యోతిష్య భీష్మ అవార్డు గ్రహీత, శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి ని పాలకుర్తి వాసులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాళ్లపెల్లి రత్నాకర్ మాట్లాడుతూ దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి డా.అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి కి న్యూఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ కాన్వకేషన్ జ్యోతిష్యంలో కొన్ని సంవత్సరాలుగా చేసిన కృషిని గుర్తిస్తూ ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సెలెన్స్ అవార్డు తో పాటుగా జ్యోతిష్య భీష్మ బిరుదు పొందాడని తెలిపారు. అవార్డు అందుకున్న ప్రసాద్ శర్మ పాలకుర్తికి రావడంతో పాలకుర్తి వాసులతో పా భక్తజనం మండలి సభ్యులు ఘనంగా సన్మానించారని తెలిపారు. ఈకార్యక్రమంలో రమేష్, చిలుకమరి సోమేశ్వర్, వరప్రసాద్, భాస్కర్, మూర్తి , కుమార్, బేకరీ కుమార్, ముతోజు రాజు, పొన్నాల శోభన్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడికి.. బయలుదేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-పాలకుర్తి

నీట్ పరీక్ష పత్రాల లీకేజీలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ పార్లమెంటు ముట్టడి కార్యక్రమానికి బుధవారం పాలకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ పిలుపు మేరకు పార్లమెంటు ముట్టడికి బయలుదేరామని యూత్ కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిల ఆదేశాలతో ఈనెల 27 నేడు జరిగే పార్లమెంటు ముట్టడికి ఢిల్లీకి బయలుదేరామని తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ వల్ల కేంద్ర ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటమాడుతుందని తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బిజెపికి గుణపాఠం చెప్పినప్పటికీ మార్పు రాలేదని విమర్శించారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్ గౌడ్, పెద్ద వంగర మండల అధ్యక్షులు బిసు హరికృష్ణ గౌడ్, తొర్రూరు మండల అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, కొడకండ్ల మండల అధ్యక్షుల దుదిమెట్ల యాకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు బానోత్ అభిరామ్ లు ఉన్నారు.

వ్యవసాయ కార్మిక సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-ఇనుగుర్తి



వ్యవసాయ కార్మికుల సమస్యలను తక్షణమే పరి ష్కరించాలని బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యా లయం ఆవరణలో సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు కు వినతి పత్రాన్ని ఇచ్చామని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బడంపల్లి వెంకటేశ్వర్లు, ప్రజాపంథా డివిజన్ నాయకుడు కందాల రంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా మండల కార్యవర్గం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నరసింహ రావుకు మెమోరాండం ఇచ్చామన్నారు...ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోళ్ల రాములు, వడియాల శ్రీనివాస్‌రావు, కందాల యాకన్న, కందుల శ్రీశైలం, గుజ్జునూరి ఎల్లయ్య, భద్రు, పిర్య, బిక్షం, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలి

తొర్రూరు:



భారతదేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. బుధవారం తొర్రూర్ ఎమ్మార్వో కార్యాలయంలో ప్రతినిధి బందం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 14 కోట్ల మంది గా ఉన్న వ్యవసాయ కూలీలకు మెరుగైన వేతన చట్టం కావాలని ఎన్నో పోరాటాలు నిర్వహించినా అధికారంలో ఉన్న పార్టీలు అమలు చేయడం లేదన్నారు.. 300 రోజుల పరిధినాలతో రోజుకు 600 కూలి గిట్టుబాటు అయ్యే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో సవరణలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి సెగ్గం యాకయ్య, వెంకటయ్య, యాకన్న, కొమురయ్య, వెంకన్న, షరీఫ్, మధు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ భూమి సాగు నిలిపివేయాలి

తహసిల్దార్‌కు వినతి

నవతెలంగాణ-చిన్నగూడూరు



గతంలో ప్రభుత్వానికి అప్పజెప్పిన భూస్వాముల భూదాన్ భూములను వెంటనే పేద, బలహీన, అట్టడుగు భూమిలేని నిరుపేదలకు వెంటనే పం చాలని కోరుతూ బుధవారం తహసీల్దార్‌కు ఎస్సీ బలహీన వర్గాలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న గూడూరు మండల కేంద్రంలోని 170 సర్వే నెంబర్ లో ఉన్న భూదాన్ భూమి పై ఉన్న రైతుల సేద్యం ఆపి వెంటనే ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతు కూలి సంఘం వామపక్ష ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, నాగన్న పవన్, రాజు, మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కదం తొక్కిన జీపీ కార్మికులు

పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన ర్యాలీ

సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా

నవతెలంగాణ-జనగామ



పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు కదం తొక్కారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని నినదిస్తూ జిల్లా కేంద్రంలో క్రిస్టియన్ గ్రౌండ్ నుండి కలెక్టరేట్ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. దారి పొడుగుతా ఎర్రజెండాలు చేత బూని డప్పుచప్పుళ్లతో పాటలు పాడుతూ, ఆడుతూ కార్మికులు నిరసన ప్రదర్శనను చేపట్టారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ ఎదుట కార్మికులు బైఠాయించి ధర్నా నిర్వహించారు.జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే ప్రభుత్వాన్ని స్పందింప చేస్తామని చేసిన నినాదాలతో కలెక్టరేట్ ప్రధాన ప్రాంగణం గేటు ప్రాంతమంతా దద్దరిల్లింది. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు వచ్చి ఏవో తీసుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు మల్లచారి అధ్యక్షతన జరిగిన నిర్వహించిన ఈ కార్యక్రమంలోసీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు గ్రామపంచాయతీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడు నెలలు అయినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు సమస్యలపై తక్షణమే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదన్నారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రిని, మంత్రి సీతక్కని ఐదు సార్లు కలిసి విన్నవించినా పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారని కాని ,ఆచరణలో ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉంటే కార్మికులు ఏమి తిని బతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్మికుల జీవితాలకు భద్రత లేదని, మల్టీ పర్పస్ విధానం వచ్చిన తర్వాత కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామపంచాయతీ కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు గూడూరు భాస్కర్, నారోజు రామచంద్రము, బత్తిని వెంకన్న, బసవ రామచంద్రు, పి.మల్లేష్, సోమన్న ఎస్.యాకన్న, కె.రాజు, రాజేష్, గుర్రం లాజరు, బోసు రాజు, టి.యాకూబ్, రామ్‌నారాయణ, కృష్ణమూర్తి, కృష్ణ, రతన్‌సింగ్, క్రాంతి, వివిధ మండలాల నుండి గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా, ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక నెహ్రూ పార్క్ వద్ద గల కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 26 మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్న వేళ వాటిని అరికట్టడానికి ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైతే సమాజానికి చాలా ప్రమాదమని తెలిపారు. ప్రధానంగా ఈ మాదకద్రవ్యాలు మనిషి యొక్క ఆలోచనా పరిజ్ఞానం, ఆలోచించే విధానం తగ్గిపోతాయని, దీంతో వ్యక్తి యొక్క ఆలోచనా పరిపక్వతను, సామర్థ్యాన్ని హరింపచేస్తాయని పేర్కొన్నారు. అలాగే అతిగా మొబైల్ ఫోన్ వాడకం కూడా విద్యార్థుల ఏకాగ్రతను నశింపజేస్తుందని, దేశంలో మొత్తం నాలుగు కోట్ల మంది ఈ మత్తుకు బానిస అయ్యారని తెలిపారు. అదే విధంగా మద్యపానం, ధూమపానం కూడా దీని కిందకు వస్తాయన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఇలాంటి బానిసత్వం నుంచి బయటకు రావాలని సూచించారు. ఇందుకోసం మనందరం సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎవరైనా ఈ మత్తు పదార్థాలను ఉపయోగించిన, క్రయవిక్రయాలు చేసినా తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే దీనిపై సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికంతో పాటు సత్కరిస్తామని తెలిపారు. మాదకద్రవ్యాల వాడకం అనేది చాలా తీవ్రమైన సమస్యఅని, ఇది ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలకు కూడా విస్తరించిందని, గ్రామీణ యువకులు ఈమత్తు పదార్థాలకు బానిస అవ్వకూడదని, సినిమాల్లో చూపించిన విధంగా చెడును అనుకరించొద్దని, మంచిని మాత్రమే తెలుసుకోవాలన్నారు. మత్తుకు పిల్లలందరూ దూరంగా ఉండాలని కోరారు. అలాగే జిల్లాలో చాలా చోట్లలో ధూమపానం ఎక్కువగా ఉందని, దీని వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, పొగాకు క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందన్నారు. ఇలాంటి చెడు అలవాట్లకు అందరూ దూరంగా ఉండాలని, దీనికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు.అలాగే అన్ని మండల కార్యాలయాల్లో, ప్రతి ఒక్క విద్యాసంస్థలో ఈ టోల్ ఫ్రీ నంబర్ - 14446 ను ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు., దీనిపై విస్తృత స్థాయి ప్రచారం గావించి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు చెప్పారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరం ప్రతిజ్ఞ చేయాలని, జిల్లాలో మత్తు పదార్థాల నిషేధానికి కృషి చేయాలన్నారు. ప్రతి బడిలో వారంలో ఒకరోజు విద్యార్థుల బ్యాగ్ లను తనిఖీ చేయాలని, గుట్కా, గంజాయి, మద్యపానం, బెట్టింగ్, పేకాట ఇవన్నీ కూడా దీని కిందికి వస్తాయని అని తెలిపారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లల్లో ఏమైనా మార్పు కనిపిస్తే వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాలని తెలిపారు. అనంతరం ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు, ఇతర అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అదే విధంగా సెల్ఫీ పాయింట్, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదకద్రవ్యాల నిషేధానికి మిషన్ పరివర్తన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు, ఇతర అధికారులు మిషన్ పరివర్తన కింద స్థానిక చౌరస్తా నుంచి నెహ్రూ పార్క్ వరకు మానవహారం ఏర్పాటు చేసి, కామాక్షి ఫంక్షన్ హాల్ కు అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు అంకిత్ కుమార్ శంఖ్వార్, భీం శర్మ, నర్సయ్యలు, డీడబ్ల్యూఓ జయంతి, డీఈఓ రాము, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, క్రైజ్ సేవ ప్రభావతి, రిసోర్స్ పర్సన్ డా. సిద్ధా రెడ్డి, ఎఫ్ఆర్వో, కమ్యూనిటీ మొబిలైజర్, సీడీపీఓలు, ఎస్ఐలు, సీఐలు, సఖి సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



జనగామ మండలం శామీర్‌పేట్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి, చిన్నారులకు అందించే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలతో శుచిరుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే వంట పాత్రలను తనిఖీ చేసి, కేంద్రంలో ఆహారం వండే వంట పాత్రల విషయంలో పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన గుడ్ల నాణ్యతను పర్యవేక్షించి, కొలత ప్రకారంగా గుడ్లు ఉండే విధంగా సరిచూసుకోవాలని, ప్రతిరోజూ గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు సక్రమంగా అందించాలని అన్నారు. కేంద్రంలోని బలహీనంగా ఉన్న పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, ప్రతి వారం చిన్నారుల బరువు కొలతలను ఎంతో జాగ్రత్తగా సరైన విధంగా నిర్వహించాలన్నారు. ఆ వివరాలను ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. అదే విధంగా సీడీపీఓలు, సూపర్వైజర్ లు ఈ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని, అలాగే పిల్లల బరువు, ఎత్తు కొలతలు వంద శాతం ఉండే విధంగా చూడాలని సూచించారు. బలహీనంగా ఉన్న చిన్నారుల తల్లులతో మాట్లాడి, వారికి తగిన సూచనలు చేశారు. కేంద్రంలో అందించే ఆహారంతో పాటు ఎక్కువ సార్లు ఆహారాన్ని తీసుకోవాలని ఆరోగ్య లక్ష్మీ తల్లులకు సూచించారు. బలహీనంగా ఉన్న చిన్నారులకు ఆశాలు, అంగన్వాడీలు బలమైన ఆహారాన్ని అందించి, తగిన విధంగా వారిని ఆసుపత్రిలో చూపించాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట డీడబ్ల్యూఓ జయంతి, సీడీపీఓ రమాదేవి, అంగన్వాడీ టీచర్ స్వరూప, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత సివిల్స్ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

సంక్షేమ శాఖాధికారి రవీందర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ స్టేట్ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్మెంట్, ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో హైదరాబాదులో బీసీ స్టడీ సర్కిల్ సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ అందిస్తుందని వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైన అభ్యర్థులు జులై 3 తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి ఉచిత కోచింగ్ తో పాటు వసతి భోజన ఖర్చులకు రూ.5 వేలు, బుక్ ఫండ్ కోసం రూ.5 వేలు అందజేస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, వార్షిక కుటుంబ ఆదాయం రూ.5 లక్షలకు మించకూడదని, 32 ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. మొత్తం 150 మందికి ఉచిత కోచింగ్ ఉంటుందని, ఇందులో 75 శాతం బీసీలకు, 15శాతం ఎస్సీలకు, 5 శాతం ఎస్టీలకు, ఇతరులకు 5 శాతం సీట్లు కేటాయించారని, ఇందులో వందమందిని ఆన్లైన్ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారని, మిగతా 50 సీట్లు సివిల్స్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు కేటాయిస్తారన్నారు. ప్రవేశ పరీక్ష రిజర్వేషన్ రూల్స్ ఆధారంగా ఉంటుందని, బీసీ స్టడీ సర్కిల్, లక్ష్మీ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాదులో శిక్షణ ఇస్తారని, దరఖాస్తు చేసుకునేందుకు జూలై 3 ఆఖరి తేదీ అని, ప్రవేశ పరీక్ష జూలై 7న ఉంటుందని, 10న ఫలితాలు వెల్లడించి అదే నెల 18 నుండి క్లాసులు ప్రారంభమవుతాయని తెలిపారు.

అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలి

అన్ని వర్గాలకు ఆదర్శం అంబేద్కర్

రాష్ట్రనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అంబేద్కర్ అన్ని వర్గాలకు ఆదర్శమని, యువత ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం జనగామ మండలం గానుపహాడ్ గ్రామంలో ఆయన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువనేత కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనంలో సాంఘిక బహిష్కరణను, అవమానాలను ఎదుర్కొని, కుల వ్యవస్థ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలనే లోతైన సంకల్పంతో సమాజాన్ని తీర్చి దిద్దేందుకు కృషి చేసారన్నారు. వివక్షను ఎదుర్కొన్నప్పటికీ అతను విద్యాపరంగా రాణించాడన్నారు. విదేశాలలో చదువు పూర్తి చేసిన తర్వాత, 1920ల ప్రారంభంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి తిరిగి వచ్చారని, ఆ సమయంలో భారతీయ సమాజాన్ని పీడిస్తున్న సామాజిక అన్యాయాలు భీమ్‌రావ్ రామ్‌జీని కుల వివక్ష నిర్మూలనకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసారని తెలిపారు. తగినంత రాజకీయ ప్రాతినిధ్యం మాత్రమే అంటరానితనాన్ని నిర్మూలించి సామాజిక స్థితిని సంస్కరించగలదని బాబాసాహెబ్ అభిప్రాయపడ్డారని చెప్పారు. తన వార్తాపత్రికలు, సామాజిక-సాంస్కృతిక వేదికలు, సమావేశాల ద్వారా అంటరానివారిని చైతన్యపరచడం ప్రారంభించాడని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా ప్రతి గ్రామంలో యువత చైతన్యంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ దాత బండిరాజుల తిరుపతమ్మ శంకరయ్య, డాక్టర్ రాజమౌళి, నర్సింగరావు, గానుగుపహాడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర యాదగిరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, మేడే శ్రీనివాస్, అలేటి సిద్దీరాములు, బొట్ల నర్సింగరావు, మాజీ ఎంపిటిసి తుపాకుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయురాలు చిన్న మాధవుని శరత్ కళ పదవి విరమణ కార్యక్రమం..



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొవ్వటూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయురాలు చిన్న మాధవుని శరత్ కళ పదవి విరమణ కార్యక్రమం బుధవారం ఆయా సంఘాల బాధ్యులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. అలాగే వారి కుటుంబ సభ్యులు ఎపీటీఎఫ్. పీఆర్‌టీయూ, టీఎస్‌పాస్ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

మర్రి గూడెంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి

నవతెలంగాణ-గార్ల

మండలంలోని మర్రి గూడెం గ్రామంలో విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత అధికారులు చూడాలని మాజీ ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.గత కొన్ని నెలలుగా పదే పదే కలుగుతున్న విద్యుత్ అంతరాయం వలన గ్రామంలో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఇబ్బందులను గమనించి విద్యుత్ కు అంతరాయం లేకుండా సరఫరా అందించాలని కోరారు.ఈ విషయమై విద్యుత్ ఎఈ మహేందర్ బాబును వివరణ కోరగా విద్యుత్ సరఫరా లో అంతరాయం లేదని ఒక్క రోజు మాత్రమే అంతరాయం కలిగిందని సాంకేతిక లోపాన్ని గుర్తించి సరఫరా చేస్తామని తెలిపారు.

యువత మారకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు

నవతెలంగాణ-లింగాలఘనపురం



యువత మార్గదవ్యాల జోలికి వెళ్లొద్దని మంచి భవిష్యత్తు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని నేటి బాలలే రేపటి యువత అని మండల నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని అంతర్జాతీయ మారకద్రవ్యాల నిరోధక దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు ప్రధాన కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com

ఇల్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

ఆర్డీవోకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రమైన తొరూర్ పట్టణంలోని పేదలు ముఖ్యంగా దళితులు, గిరిజనులు ఇతర వర్గాల పేదలకు డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథ) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం ఇల్లు లేని నిరుపేదలతో తొర్రూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నరసింహారావు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలు రానున్న వర్షాకాల సీజన్లో అనేక కష్టాలు, ఇబ్బందుల నుండి కాపాడాలని అలాంటి వారికి డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దష్టి పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదంటే ప్రజా ఉద్యమాలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో సెగ్గం యాకయ్య, ఎండి షరీఫ్, వెంకన్న, శేఖర్, రాములు రామస్వామి, మధు, సోమయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు. స్పందించిన ఆర్డీవో ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవహరిస్తామని మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపిస్తానని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు.

నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-గార్ల



నీట్ పరీక్ష లీకేజీ ఘటన పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక డోర్నకల్ రోడ్డు సెంటర్‌లో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నీట్ పరీక్షలు లీకేజ్ ఘటన కు వ్యతిరేకంగా బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాయక్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నీట్ పరీక్ష ను రద్దుచేసి తిరిగి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మాళోత్ శాంతి కుమార్, నాయకులు భూక్య ఫుల్ సింగ్, లకావత్ శ్రీను, రునావల్ రాజేష్, భూక్య కోటేష్, శ్రీనివాస్, గుగులోతు రమేష్, హరిచందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నూతన పీఆర్‌సీలో కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మహబూబాబాద్ కలెక్టరేట్ ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్ము దేవేందర్, కాంపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, ఎస్ఎంఆర్. ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు అన్నారు. పట్టణాలలో, నగరాలలో ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా



మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా వివక్షతకు గురౌతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే 2వ పీఆర్‌సీలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. జీఓఆర్టి నెం.60, 63 లలో నిర్ణయించిన విధంగా కేటగిరీల వారీ వేతనాలను అమలు చేయాలన్నారు. జీఓఆర్టి నెం. 1037లో ప్రతిపాదించిన మున్సిపాల్టీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎస్ఎంఆర్, ఫిక్స్-పే కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, జిల్లా నాయకులు తోట శ్రీనివాస్,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కాగితం శ్రీనివాస్, పార్నంది కష్ణ, ఆకారపు విజయ్, ఆవుల వెంకన్న, ధారా వెంగళరావు, ఇమ్మడి పద్మ పుచ్చకాయల లక్ష్మి చెడుపాక అచ్చమ్మ,, రామస్వామి, మురళి తొర్రూరు మున్సిపల్ నాయకులు వెంకట రామ నరసయ్య, శంకర్, యాకయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాలకు అలవాటు పడటం దేశ అభివృద్ధికి ప్రమాదకరం: జడ్జీ సరిత

నవతెలంగాణ-తొర్రూరు

నేడు సమాజంలో యువత మాదకద్రవ్యాలకు అలబాటుపడడం దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని స్థానిక కోర్టు జడ్జి మట్టా సరిత అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల తొర్రూరు లో బుధవారం ప్రధానోపాధ్యాయులు జై లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. ముందుగా హైస్కూల్ నుండి గాంధీ సెంటర్, కూరగాయల మార్కెట్, అన్నారం రోడ్డు, బస్టాండ్ మీదుగా విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుత కాలంలో మాదకద్రవ్యాలు సామాన్య ప్రజలతో పాటు యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తూ యువత పెడదారిలో వెళ్లడానికి ప్రధాన కారణం అవుతున్నాయన్నారు. వివిధ రకాల మాదకద్రవ్యాలను ఉపయోగించినా, సరఫరా చేసినా, ఇతరులు వాడడానికి ప్రోత్సహించిన కఠిన శిక్ష పడుతుందని తెలిపారు. ప్రారంభంలో సరదాగా వాడటం లేదా స్నేహితుల ఒత్తిడి వల్ల వాడడం మొదలై వాటికి బానిసలవ్వడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్యాలు వాడడం వల్ల అనేకమైనటువంటి ఘోరాలు సమాజంలో జరుగుతున్నాయని కాబట్టి విద్యార్థులు వాటి ప్రభావానికి లోను కాకుండా చదువు మీద శ్రద్ధ వహించి ఉన్నత భవిష్యత్తును కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి విద్యాధికారి గుగులోతు రాము, ఎంఎన్ఓ ఎం.బుచ్చయ్య, తొర్రూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గణపురం రామకష్ణ, న్యాయవాదులు, ఎస్సై రాంజీ నాయక్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

అంతర్జాతీయ మారకద్రవ్యాల నివారణ దినోత్సవం..

మరిపెడ:



మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు మారకద్రవ్యాల వినియోగం ద్వారా వచ్చే అనార్థాలను గురించి విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ కవిత అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన వకృత్వం పోటీలను నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తతీయ, బహుమతులను అందజేశారు. అంతర్జాతీయ భారత ద్రవ్యాల నివారణ దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంటీ డ్రగ్ కమిటీ అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాంపురం హైస్కూల్‌లో..

మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక సీతారాంపూర్ హైస్కూల్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్య నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మా దకద్రవ్యానికి వ్యతిరేకంగా, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఇందులో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సునీల్ మాట్లాడుతూ నేడు ప్రపంచాన్ని పీడిస్తున్న మద్యపానం, ధూమపానం డ్రెస్ ఇతరత్రా మాదకద్రవ్యాలు వాడుతూ తమ కుటుంబాలను కూల్చుకుంటున్నారని, ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు మైకంలో ఏమి చేస్తున్నారో తెలియక సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని, కావున క్రమశిక్షణతో యువత, విద్యార్థులు తమ జీవితాలను మార్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిహెచ్ ప్రభాకర్ రావు, మంగు, హరి, ఇందిరా, లాల్ చందు , పీఈటి ఇతర ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.


జెడ్పీపీఎస్ పాఠశాలలో.. .

గూడూరు:

మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీని గూడూరు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. గూడూరు జెడ్పిపిఎస్ బాలబాలికల పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు గూడూరు మండల కేంద్రంలో మానవహారం నిర్వహించారు మారకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, ఎంపీటీసీ కత్తి స్వామి, ఎంఎన్ఓ రవికుమార్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ, ఉపాధ్యాయులు హరి శంకర్ శ్రీనివాస, సునీత, శరత్ బాబు ,శ్రీధర్ అనిల్, కుమార్, మహబూబ్ అలీ, వెంకటేశ్వర్లు, సులోచన యకలక్ష్మీ ,సంధ్యారాణి, రాజ్యలక్ష్మి , జయశ్రీ వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఎంపీపీ

పెద్దవంగర:



యువత మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న, జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతను ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలతో, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. ప్రధానోపాధ్యాయుడు బుధారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువత మత్తుకు బానిసై వారి ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని, తద్వారా నేరాలు, దొంగతనాలకు అలవాటు పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉమ, ఉపాధ్యాయులు రాజలింగం, అంజయ్య, తఖీ పాషా, గౌరీ శంకర్, శ్రీధర్, సత్యం, సారయ్య, రమేష్, ప్రభాకర్, సువర్ణ, కరుణ, హైమ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలి

గార్ల:



యువత మత్తు పదార్థాలైన గంజాయి, కొకైన్, పోగాకు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందారావు అన్నారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన,మానవ అక్రమ రవాణా పై విద్యార్థుల కు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వలన నాడీ వ్యవస్థ పై ప్రభావం చూపుతాయని,మత్తు వ్యసనానికి బానిసలు గా మారి భవిష్యత్తు దెబ్బతింటుందని విద్యార్థులకు సూచించారు. ఈ సదస్సులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అడపాల ప్రసాదరావు, కళాశాల అధ్యాపకులు ఈ డబ్ల్యూ ఆనంద్ కుమార్, జి రఘుబాబు, బి.జోగ్య, సత్యనారాయణ, జి.సోమన్న, టినాగేశ్వరరావు, జి రాంబాబు, యు.శ్రీనివాస్, సుజాత, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలి



రిటర్‌మైంట్ బెనిఫిట్స్, వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలి

జిల్లా అధికారిని వరలక్ష్మికి సీఐటీయూ వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి డీడబ్ల్యుఓ వరలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు బెస్త సంపూర్ణ, ధారా స్నేహ బిందులు మాట్లాడుతూ అంగన్వాడీలకు పెరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతనాన్ని రూ.26వేల పెంచాలని కోరారు. 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హాయంలో 24 రోజులు సమ్మె జరిగిందని సమ్మె కాలంలో మంత్రులు అధికారులు చర్చించి టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని హామీ ఇచ్చారు. 60 సంవత్సరాల తర్వాత వీఆర్ఎస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో లో ఇస్తామన్నారు. కానీ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మెమో నెంబర్ 1334 / ఐ సి డి ఎస్ /1/ 2024 తేదీ 3. 4 .2024న విడుదల చేసింది .టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు రూ.50,000 ,రిటర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని జీవో విడుదల చేశారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాలు అందజేశారు. గత ప్రభుత్వంలో సమ్మె సందర్భంగా నేటి మంత్రులు ఆనాడు ప్రతిపక్షంలో ఉండి అనేక హామీలు ఇచ్చారు. అంగన్వాడి టీచర్లకు ఇచ్చిన హామీలు మరిచారన్నారు..కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మెమో నెంబర్ 1334 ఉపసంహరించుకొని టీచర్లకు రూ.రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, 60 సంవత్సరాల తర్వాత విఆర్ఎస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, యూనియన్ జిల్లా నాయకులు గుగులోతు సరోజ, మంగమ్మ అండాలు, ఉమా, మంజుల, వీరలక్ష్మి, సరస్వతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా.. తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-గార్ల



బ్రేక్ లు ఫెయిల్ అయి అదుపు తప్పి ట్రాక్టరు బోల్తా పడిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బంగ్లతండా నుండి ముత్తితండా కు వస్తున్న క్రమంలో చిన్న బంజార తండా క్రాస్ రోడ్డు మూల మలుపు వద్ద ట్రాక్టరు బ్రేక్ లు ఫెయిల్ కావడంతో అదుపు తప్పి పక్కన ఉన్న కాలువలోకి దూసుకు వెళ్ళడంతో డ్రైవర్ సోను ఒక్క సారిగా ట్రాక్టరు మీద నుండి క్రింద కు దూకడంతో తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. కాలువలో పడిన ట్రాక్టరు ను జెసిబి, రెండు ట్రాక్టర్‌ల సహాయంతో బయటకు తీశారు.

మహిళపై పెరుగుతున్న దాడులను నిరోధించడానికి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి



నవతెలంగాణ-గార్ల

దేశంలో, రాష్ట్రంలో మహిళలపై రోజుకు రోజు పెరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరోధించడానికి మహిళ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ కవిత, జిల్లా నాయకురాలు ఎండి కవితలు లు అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో గోళ్ళ సుజాత అధ్యక్షతన గుగులోతు హంకి నగర్‌లో బుధవారం జరిగిన పివోడబ్లూ మండల మండల మహాసభ లో వారు మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఆదివాసి, దళిత, బలహీన వర్గాలకు చెందిన మహిళలు, చిన్నారుల పై దాడులు, లైంగిక దాడులు పెరిగిపోతున్నాయని, దాడులకు పాల్పడిన వారిపై కఠి నమైన చర్యలు తీసుకోకపోవడం వలన అవే ఘటనలు పునరా వృతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న వివక్షత, దాడులకు వ్యతిరేకంగా స్త్రీ, పురుషుల సమానత్వం కై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష,కార్యదర్శులుగా నన్నే బోయిన సరస్వతి, గోళ్ళ సుజాత, సభ్యులుగా జి.విజయ,అన సూర్య తేజ, ఎ.పాక పద్మ ఎన్.చిన్న నాగమణి, ఎస్.కె బీజాంబి, జె.మంగమ్మ, ఇస్లావత్ రజిత, జి.వినోద తో పాటు 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డీవీ కృష్ణ స్ఫూర్తితో బలమైన విప్లవోద్యమాన్ని నిర్మిద్దాం

నవతెలంగాణ-బయ్యారం

భారత విప్లవోద్యమ నాయకుడు, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి అమరుడు డీవీ కృష్ణ స్ఫూర్తితో బలమైన విప్లవాన్ని నిర్మిద్దామని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథ) మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యంలు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో డీవీ కష్ణ రెండో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలితరం విప్లవోద్యమ నాయకుల్లో ముందు వరుసలో నిలిచిన విప్లవ నాయకుడు, కష్ణ నేటి తరం కమ్యూనిస్టు విప్లవకార్లకు ఆదర్శమూర్తి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాబంధ డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, నాయకులు జల్లి వెంకన్న, ఎస్.కె జానీ, మేకపోతుల శ్రీను, గణేష్, రమేష్, నారాయణరెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విప్లవ కమ్యూనిస్టు కార్మిక యోధుడు డీవీకే

తొర్రూరు:

భారత దేశ విప్లవోద్యమంలో ప్రజాయుద్ధ పంథా ను అభివృద్ధి చేసి వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాలని చెప్పిన కార్మిక పోరాట యోధుడు దుర్గంపూడి వెంకటకృష్ణ(డీవీకే)అని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథ) మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం డీవీకే రెండవ వర్ధంతి సందర్భంగా తొర్రూర్ ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో పూలే విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. అనేక కార్మిక హక్కులను, ప్రజల హక్కులను



ఐక్యంగా పోరాటాల ద్వారా ఎలా సాధించుకోవచ్చో ఆచరించి నిరూపించిన ఘనత డివికే దేనని అన్నారు. ఉపన్యాసాలు, రచనలు చేసి పీడిత వర్గాలను విప్లవ కార్యముకులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. అలాంటి డివ్జి కృష్ణ నేడు మన మధ్య లేకపోవడం విప్లవోద్యమాలకు కార్మిక ఉద్యమాలకు తీరని లోటు అని రవి అన్నారు. అనంతరం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పందా) తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముందంపల్లి వీరన్న మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి బారిన పడిన డివి కష్ణ చనిపోయే రోజు వరకు ఎంతో గుండె ధైర్యంతో కార్మికులకు, కార్యకర్తలకు, సిద్ధాంత రాజకీయ విషయాలను బోధించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంద తొర్రూరు సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి సెగ్గం యాకయ్య, నాయకులు ఎండి షరీఫ్, గద్దల వెంకటయ్య, గజ్జి యాకయ్య, ఏరుగొండ కొమురయ్య, సోమ నరసయ్య, యాకయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాల జర్నలిస్టుల వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలి: టీఎంజేఏ



నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 30న తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన(టీఎంజేఏ) మొదటి వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్, గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో కలిసి ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక దశాబ్దాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు కనీసం ఇల్లు లేని వారు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నూతన ప్రభుత్వ హయాంలోనైనా ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికీ నేటికీ జర్నలిస్టులకు 100శాతం రాయితీతో ప్రైవేట్ పాఠశాలలో జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని కోరారు. అనేక సమస్యల సాధనకై జిల్లా కేంద్రంలో నిర్వహించే వార్షికోత్సవ సభకు జిల్లా మాల జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న వివిధ జర్నలిస్ట్ సంఘాల నేతలు, ఆయా జిల్లాల నుండి మాల జర్నలిస్ట్ లు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ రాజ్‌కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శులు చదల యాకాంతం, కొప్పుల శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గొల్ల రాజుల వరద పాశం పండుగ

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని గుంటీ చెరువు సమీపంలోని యాదవుల కుల దైవం గొల్ల రాజుల దేవాలయం వద్ద బుధవారం పాలు పొంగిచ్చుట, వరద పాశం కార్యక్రమాన్ని గ్రామంలోని యాదవ సంఘం సభ్యులు నిర్వహించారు. ప్రతి ఏడాది తొలకరి సమయంలో యాదవులందరూ కలిసి గొల్ల రాజుల ఆలయం కాడికి వెళ్లి బియ్యం, బెల్లం, పాలు, కుడుకలతో కలిపి పాశం, బువ్వ తయారుచేసి గొల్ల రాజులకు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం గుంటి చెరువులో ఉన్న భోగిందాని ఉయ్యాల, పెద్ద బండరాయిపై వరద పాశం బువ్వను పోసి యాదవ సంఘం పెద్దలు, ప్రజలు, యువకులు, పిల్లలు అందరు కలిసి నాకారు. ఇలా చేయడం వల్ల వర్షాలు కురుస్తాయని ఇక్కడి ప్రజలు విశ్వసిస్తారు. యాచారం తమ పూర్వీకుల కాలం నాటి నుండి వస్తుందని యాదవ పెద్దలు తెలిపారు. పాలు పొంగిచ్చుట కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు పచ్చిపాల దర్గయ్య, ఉపాధ్యక్షుడు బండి వెంకన్న, జిలుగుల సైదమ్మ, చిన్నాల పరశురాములు, చెవ్వ నారాయణ, లింగన్న, రవి, అశోక్, పెద్ద గొల్ల కుటుంబస్తులు, సార గొల్ల కులస్తులు,, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరులో పాఠశాలల బంద్..

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని కోరుతూ బుధవారం ఏబీవిపి రాష్ట వ్యాప్తంగా పాఠశాలల బంద్ లో భాగంగా తొర్రూరులో బంద్ నిర్వహించారు. తొర్రూరు పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్ధు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలు ప్రారంభం అయి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు.ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని ఆరోపించారు. ఈకార్యక్రమంలో మనోజ్, సాయి, రిత్విక్, రవి, సంతోష్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టం చేయాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-బయ్యారం

వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టం చేయాలని కనీస వేతనం రూ.600 రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘ (ఏఐపీకేఎంఎస్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం మాట్లాడుతూ.. 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికుడికి ఐడి కార్డు ఇచ్చి 10,000 పెన్షన్ ఇవ్వాలని కోరారు.ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య వైద్యం ఉచితంగా అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీ విధంగా 12 వేల రూపాయల జీవన భృతిని వెంటనే ఇవ్వాలని, వ్యవసాయకులకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతులకు ఇచ్చే విధంగా జీవిత బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగ్గన్న మాట్లాడుతూ.. వ్యవసాయ కార్మికులకు ఇవ్వాల్సిన అన్ని సౌకర్యాలు వెంటనే కల్పించాలని కనీస వేతనం చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్కే జానీ, శ్రీను, వెంకన్న, నారాయణరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ విద్యుత్ మీటర్‌ల వినియోగ దారులు బకాయిలు చెల్లించాలి

నవతెలంగాణ-గార్ల

మండలంలోని వివిధ రకాలైన షాపుల కోసం వినియోగిస్తున్న కమర్షియల్ మీటర్ల విద్యుత్ వినియోగదారులు వెంటనే బకాయిలు చెల్లించాలని విద్యుత్ ఎఈ మహేందర్ బాబు కోరారు. విద్యుత్ శాఖ డిఈ విజయ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కమర్షియల్ మీటర్ల ను కలిగి ఉన్న పలు షాపు లలో విద్యుత్ సిబ్బంది తో కలిసి బుధవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎఈ మహేందర్ బాబు మాట్లాడుతూ కమర్షియల్ మీటర్ల క్రింద ఏర్పాటు చేసుకున్న క్యాటగిరి-2, క్యాటగిరి-3 మీటర్ల ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలని, లేని పక్షంలో సర్వీసులు తొలగించబడతాయని సూచించారు.ఈ కార్యక్రమం లో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - పర్వతగిరి



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మొదటిసారి బుధవారం వరంగల్ కు వచ్చారు. ఈ సందర్భంగా హనుమకొండ లోని హరిత కాకతీయ హెూటల్‌లో తీన్మర్ మల్లన్నను పర్వ తగిరి మండలం లోని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కంది కట్ల అనిల్, కొంకపాక మాజీ ఉపసర్పంచ్ రంగు రంజిత్ గౌడ్, వీరే శం తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేడు మేడారం హుండీల లెక్కింపు

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల హుండీలను నేడు లెక్కింపు ప్రారంభిం చనునట్లు మేడారం ఈవో రాజేంద్రం ప్రకటనలో తెలిపారు. పూజారులు రెవెన్యూ పోలీస్ భారీ బందోబస్తు నడుమ మేడారంలోని ఎండోమెంట్ కార్యాలయం ఆవరణలో హుండీల లెక్కింపు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అటవీశాఖ అధికారులను సస్పెండ్ చేయాలి : సీపీఐ(ఎం)

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-ములుగు

కన్నాయిగూడెం మండల కేంద్రంలో బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పద్దం లక్ష్మయ్యకు న్యాయం చేయాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ఈనెల 23 న కన్నాయిగూడెం మండలం మోలకపల్లి గ్రామానికి చెందిన పద్దం లక్ష్మయ్య ఆత్మహత్య చేసుకున్నాడని, గ్రామానికి వెళ్లి వివరాలు పరిశీలించామన్నారు. మొలకపల్లికి చెందిన నలుగురు గిరిజన కూలీలు బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన జనగం సమ్మయ్యకు, మరొకరు వీరిని కూలికి పిలిచారన్నారు. ఫారెస్ట్



బీట్ ఆఫీసర్ అసలు పోడు వ్యవసాయాన్ని ప్రేరేపిస్తూ అక్రమంగా అడవిని అమాయక గిరిజనులచే కొట్టించాడని, కేసును విచారణ చేయకుండా నలుగురు పై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కేసు నమోదు చేశారని అన్నారు. దీంతో పోలీసులు ఆయనను బెదిరించి తెల్లారి తిరిగి రమ్మని చెప్పినందుకు భయాందోళన చెందిన లక్ష్మయ్య ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. వెంటనే లక్ష్మయ్య కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని, తప్పుడు కేసు నమోదు చేసిన బీట్ ఆఫీసర్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వం వలస ఆదివాసులకు పోడుపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జిల్లాలో ఇలాంటి ఘటనలు జరగకుండా మంత్రి సీతక్క చూడాలని పేర్కొన్నారు. ధర్నా అనంతరం తాహసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా జిల్లా కమిటీ సభ్యులు ఎండి దావూద్ ,ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్, కన్నాయిగూడెం మండల కన్వీనర్ కావేరి సుధాకర్, భద్రయ్య, పవన్, రామారావు, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించు కుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవో కార్యాలయం వద్ద జ్యోతి భా పూలే తెలంగాణ బీసీ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల నుండి వరంగల్ మామనూర్ గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్‌తో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రగ్ దుర్వినియోగం అక్రమ



రవాణాకు వ్యతిరేకంగా సైనికుల్లా పోరాడతామని ఉద్యోగులు, ప్రజలు, యువకులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జ్యోతి భా పూలే తెలంగాణ బీసీ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో 'సాక్ష్యం స్పష్టంగా ఉంది నివారణ పెట్టుబడి' అనే అంశం పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి చెడు అలవాట్లకు, ఆలోచన లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుం చే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండి సమాజంలో కూడా చైతన్యం కల్పించా లని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లా డుతూ దేశ భవిష్యత్తు నిర్ణయించేది విద్యార్థులేనని, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులేస్తూ ముందుకు సాగాలన్నారు. ఎవరైనా చెడు అలవాట్లకు బానిసలైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. డీసీపీ రవీందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకో వడం కానీ, వాటిని రవాణా చేయడం కానీ నేరమని అన్నారు. అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమాధికారి హైమావతి, మామునూర్ ఏసిపి తిరుపతి రావు, టాస్క్‌ఫోర్స్ సీఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ గెస్ట్ హౌస్ సీజ్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగర పరిధి ఎల్‌బినగర్‌లో ఎలాంటి వ్యాపార అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఏఎస్ గెస్ట్ హౌస్‌ను బల్దియా శానిటేషన్ అధికారు లు బుధవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య ఆరోగ్యాధికారి రాజేష్ మాట్లాడుతూ ఎల్‌బినగర్‌లో అనధికారికంగా అతిథి గృహాన్ని నిర్వహించడమే కాకుండా కాలనీ ప్రజలకు ఇబ్బం దులు కలుగజేస్తున్నారనే ఫిర్యాదుల వచ్చాయని అన్నారు. జిడబ్ల్యూఎంసీ కమీషనర్ ఆదేశాల మేరకు శానిటేషన్ అధికారులు దాడి చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు. అనుమతులు లేని కారణం గా నోటీసులు అందజేశామని, అయినప్పటికీ ట్రేడ్ లైసెన్సు పొందకుండా వ్యాపారం చేస్తుండడంతో సీజ్ చేసామన్నారు. నగరంలో వ్యాపారాలు కొనసాగించేవారు అనుమతులు పొందాలన్నారు. శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ధరం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో అధిక దిగుబడులు

జిల్లా వ్యవసాయ అధికారిని ఉషా దయాల్

నవతెలంగాణ-దుగ్గొండి

రైతులు పంట పొలాల్లో పచ్చిరొట్ట వేసి కలియ దున్నితే అధిక లాభాలు పొందవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారిని ఉషా దయాల్ అన్నారు. మండలం లోని అడవిరంగాపురం గ్రామంలో బుధవారం పంటల నమోదుని తనిఖీ చేశారు. అనంతరం అడవిరంగాపురం, గిర్నిబావి గ్రామాలలో సందర్శించారు. జాతీయ ఆహార భద్రత మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్సల్టెంట్ పి సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి మధు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు వరి, పత్తి, మొక్కజొన్న పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పంట సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకు మందులు పిచికారి చేయాలని సూచించారు.

పనులు పూర్తి చేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం

పాఠశాలలు ప్రారంభమైనందున విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అమ్మ ఆదర్శ పాఠశాలల అభివద్ధి పనులను ఆటంకం లేకుండా వెంటనే పూర్తి చేయాలని ఎంపీపీ కందగట్ల కళావతి ఆదేశించారు.బుధవారం మండలంలోని మొండ్రాయి, నార్లవాయి,నల్లబెల్లి గ్రామాలలోని పాఠశాలలలో జరుగుతున్న అభివద్ధి పనులలనుఅధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మెన్ లతో మాట్లాడుతూ పాఠశాలలలో జరుగుతున్న అభివద్ధి పనుల కొరకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి 95లక్షలు నిధులు మంజూరీ చేయించారని, అట్టి అభివద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పిఆర్ ఏఈ రమేష్ ను పూర్తి చేసిన పనులను త్వరగా బిల్స్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుమలత నరేష్ , పీఆర్ ఏఈ రమేష్, మొండ్రాయి హెచ్ ఎం విజయ, నల్లబెల్లి హెచ్ ఎం నరసింహ స్వామి, మడత కేశవులు, కోడూరి రజిత రమేష్ సుధాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు సుధాకర్, శ్రవణ్ పాల్గొన్నారు.

హెడ్మాస్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండల పరిధిలోని కోనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నూతన ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌ను పాఠశాల చైర్మన్ ఎర్ర మమత బుధవారం ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు,రాజేందర్, సుభాష్,ఆజాం, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామ పెద్దలు ఎడ్ల నారాయణరెడ్డి, ఎర్ర రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ శారదా దేవిని కలిసిన డీఎస్పీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ జిల్లా నూతన కలెక్టర్గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సత్య శారదాదేవిని బుధవారం ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ శారదా దేవిని సత్కరించారు కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి మేకల సుమన్ నాయకులు కట్కూరి సునీల్, సిలువేరు రవి, దామెర శ్రావణ్, దామెర అరుణ్, పూరెల్ల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతు

నవతెలంగాణ-కాశిబుగ్గ

జులై 7న జరగనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ పిలుపునిచ్చారు. ఎంఎస్పి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగారపు మల్లన్న ఆధ్వర్యంలో బుధవారం 14వ డివిజన్ ఎస్సార్‌నగర్‌లో జరిగిన విద్యార్థి, యువజన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బుర్రి సతీష్ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ 30ఏళ్ల ఉద్యమ ప్రస్థానం, జెండా గద్దెల నిర్మాణం, ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ, తదితర అంశాలపై చర్చించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు కట్ల రాజశేఖర్, గోవిందు అభిలాష్, కవ్వంపల్లి రవి, దుప్పటి రమేష్, తప్పెట్ల కళ్యాణ్, జీవన్, అంబేద్కర్, అఖిల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

8 న సదరం క్యాంప్

నవతెలంగాణ - పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 28 న నిర్వహించనున్న సదరం క్యాంపుకు స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు మాత్రమే హాజరుకావాలని చీఫ్ సూపరిండెంట్ డాక్టర్ బి నరసింహస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ టెస్ట్ రిపోర్ట్,ఆధార్ కార్డు,పాస్ పోర్ట్ పోటోల తో సదరం క్యాంపు కు రావాలని ఆయన తెలిపారు. సదరం సర్టిఫికెట్ విషయమై ఎవరైనా దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు.

'ప్రభుత్వ భూములను రక్షించాలి '

నవతెలంగాణ-కాశిబుగ్గ

సర్వేనెంబర్ 107 లోని ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల బారి నుండి కాపాడాలని సీపీఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్సా రవీందర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం 18వ డివిజన్ పరిధి గాంధీనగర్ శివారులో కబ్జాకు గురైన స్థలాన్ని సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ గొర్రెకుంట శివారులోని సర్వేనెంబర్ 107లో గల 12ఎకరాల 25 గుంటల ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారులు కబ్జా చేస్తున్న సమయంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలు భూ పోరాటాలు నిర్వహించి 500 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నాయన్నారు. ఈక్రమంలో పేదలందరికీ ఇంటి పట్టాలి ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని గత ప్రభుత్వానికి విన్నవించామన్నారు. వారు సర్వే చేసి పట్టాలు ఇస్తూ మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. అయితే 12ఎకరాలు 25గుంటల భూమిలో ఎకరం భూమిని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం అధికారులు సర్వే చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆ భూమిపై కన్నేసిన కొంతమంది నాయకులు ఆ స్థలంలో మొరం పోయించి చదును చేసి అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అట్టి భూమిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ స్కూల్, అంగన్వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుండె బద్రి, టి రాములు, మేడిది అశోక్, కొయ్యడ మనోహర్, రాజేష్, షారుక్ ఖాన్, నోముల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

పంటల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి

జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి ఉష

నవతెలంగాణ-సంగెం

ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు వరి, పత్తి, మొక్కజొన్న పంటల పట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి ఉష అన్నారు. బుధవారం మండలంలోని గవిచర్ల గ్రామంలో పంటల నమోదుని కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం గవిచర్ల, తీగరాజుపల్లి, కాపులకనపర్తి గ్రామాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. వరి సాగు చేసే రైతులు పచ్చి రొట్ట పైరుగా పెసర, జీలుగ మొదలగు పచ్చి రొట్ట పైర్లను తప్పనిసరిగా వేసుకోవాలని అన్నారు. ఇంకా నార్లు పోయని రైతులు జగిత్యాల వరి -2,3, వరంగల్ సన్నాలు, వరంగల్ సాంబ, జగిత్యాల మశూరి రకాలను సాగు చేసుకోవాలన్నారు. వరి నారు మడిలో ఆకులు పసుపు, ఎరుపు రంగు కనిపిస్తే వ్యవసాయ అధికారుల సూచన మేరకు మందులు వాడాలన్నారు. పత్తిలో కలుపు నివారణకు, రసం పీల్చే పురుగు నివారణకు, పచ్చదోమ, పేను, పై ముడత, రసం పీల్చే పురుగు నివారణ కోసం కాండానికి పూత పూసే పద్ధతిని చేపట్టాలన్నారు. మొక్కజొన్న లో కలుపు నివారణకు అధికారుల సలహాలు, సూచనలు పాటించి పంటలను రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జాతీయ ఆహార భద్రతా మిషన్ కన్సల్టెంట్ పి సారంగం, గవిచర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సాగర్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు 'మహిళాశక్తి' : ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం

రాష్ట్రం ప్రభుత్వం మహిళాసాధికారతకు మహిళశక్తి పథకం ప్రవేశపెట్టిందని, ఈ పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శాంతి మండల సమాఖ్య భవనంలో జరిగిన మహిళాశక్తి పథకం పై అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. అర్హత ఉన్న మహిళలకు గుర్తించి వ్యాపార రంగంలో రాణించేలా నైపుణ్యాలు, మెలకువలతోపాటు అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్వయం సహాయక బృందం మహిళలకు ఎలాంటి ప్రీమియం లేకుండా రుణ బీమాలో రూ.2లక్షల వరకు, ప్రమాద బామాలో రూ.10 లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజ్ కల్పిస్తుందని తెలిపారు. జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ... వివిధ రకాల మైక్రో ఎంటర్ప్రైజెస్‌లు ఏర్పాటు చేసుకునేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. వ్యవసాయంతో పాటు అనుబంధంగా అదనపు ఆదాయం కోసం పాల దిగుబడిని పెంచుటకు డైరీ స్థాపించి, నిర్వహించే లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో మేలుజాతి పెరటి కోళ్లకు మంచి డిమాండ్ ఉన్నందున ఆసక్తి ఉన్న లబ్ధిదారులను గుర్తించాలని, మదర్ యూనిట్ లకు లబ్ధిదారుల ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపీటీసీ మల్లయ్య, యూబీఐ మేనేజర్ అనిల్, ఏపీఎం కిషన్, మండల సమాఖ్య కార్యదర్శి రాజమణి, కోశాధికారి రేణుక, సీసీలు రాజయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

'అసైన్డ్ భూమిపై హక్కు కల్పించాలి'

నవతెలంగాణ - రాయపర్తి

ఆర్థికంగా చితికిపోయిన తమకు మండల కేంద్ర శివారులో అసైన్డ్ భూమిపై హక్కు కల్పించి తప్పుడు ధ్రువపత్రాలతో భూమిని పట్టా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల కేంద్రానికి చెందిన జేరిపోతుల యాకయ్య, జేరిపోతుల నరేందర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మండల మేజిస్ట్రేట్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడారు. మండల కేంద్ర శివారులో 52/1/ఏ సర్వే నెంబర్ లో గత ప్రభుత్వం తమ తాతకు, వారి అన్నదమ్ములకు ఒక్కొక్కరికి 16 గుంటల చొప్పున వ్యవసాయం చేసుకోవడానికి కేటాయించిందని తెలిపారు. కాలక్రమేన భూమిని కొన్ని కారణాల వల్ల ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తెలిపారు. ఇప్పుడు తమ కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. వ్యవసాయం చేసుకోవడానికి తమకు అసైన్డ్ భూమిని కేటాయించాలని కోరారు. తమ భూమి తమకు వచ్చేంతవరకు న్యాయపరంగా పోరాడతాము అన్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి'

నవతెలంగాణ-వాజేడు

వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇళ్లు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, లేదంటే విష జ్వరాలు, ఇతర వ్యాధులు వ్యాప్తి చెందుతాయని పేరూరు వైద్యాధికారి డాక్టర్ రాహుల్ అన్నారు. బుధవారం కృష్ణపురం గ్రామంలో ఇంటింటి సర్వే వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంగీత, తిరుపతి, శ్రీను, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ- ములుగు



బుధవారం బండారుపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్‌కు సమీపంలో ఇండోర్ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. పరిశిలించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఈఈ అజయ్‌కుమార్ 298/62 సర్వే నెంబర్‌లో 6 ఎకరాల విస్తీర్ణంలో స్టేడియం కు సంబంధించిన 400 మీటర్, 100 మీటర్ రన్వే బాస్కెట్‌బాల్ గ్రౌండ్, టేబుల్ టెన్నిస్ కోర్ట్ స్విమ్మింగ్ పూల్, పార్కింగ్ డిజైన్లు తదితర వివరాలు కలెక్టర్‌కు తెలిపారు. ఇండోర్ స్టేడియం కు సంబంధించిన స్థలమును ముందుగా చదును చేసి ప్రహరీ చేపట్టి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, ఇన్‌చార్జి ఈడీ తుల రవి, పంచాయతీరాజ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

ఐలాపూర్ గ్రామాన్ని ఐటీడీఏ పీవో సందర్శన

నవతెలంగాణ- ములుగు

కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ మారుమూల గ్రామాన్ని బుధవారం ఎటునాగారం ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా సందర్శించారు. పాఠశాలలో మరమ్మతు పనులు, గ్రామంలోని కనీస సౌకర్యాలను పరిశీలించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలను మాజీ సర్పంచ్, గ్రామస్తులతో కలిసి సందర్శించి పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, స్టాక్ లభ్యత, కేంద్రానికి వచ్చే చిన్నారులపై ఆరా తీశారు. వర్షాల కారణంగా రవాణా అవసరం ఉంటుందని అంగన్‌వాడీ టీచర్లు నివేదించారు. ఈ విషయంలో 3నెలల స్టాక్‌ను సాధారణంగా సబ్ డిపోకు, నిర్దిష్టంగా అంగన్‌వాడీ కేంద్రానికి మార్చడానికి జీసీసీ వాహనాన్ని ఏర్పాటు చేయాలని జీసీసీ మేనేజర్‌ను ఆదేశించారు. పాఠశాలలో మరమ్మతు పనులు చేపట్టి సంబంధిత ఇంజనీర్‌తో సమన్వయం చేసుకుని ప్యాచ్ వర్క్‌లు, కిచెన్ షెడ్ లెవలింగ్, మరుగుదొడ్ల మరమ్మతులు, సెప్టిక్ ట్యాంక్ లీకేజీలు, వెంటనే చేపట్ట ఇప్పటికే ఉన్న ఆర్ఓ వాటర్ ప్లాంట్‌కు ఏటీడీవోతో సమన్వయం చేసుకుని మరమ్మతులు చేయాలని హెడ్‌మాస్టర్‌కు సూచించారు. ప్రాజెక్ట్ అధికారితో సంభాషణలో కొండాయి నుండి ఐలాపూర్ వరకు రోడ్డు ప్యాచ్ వర్క్, బోర్ వెల్ ఫ్లషింగ్, బీఎస్ఎన్ఎల్ టవర్, ఆపరేషనల్ డిప్యూటీ ఈఈ సమన్వయంతో విద్యుత్ కనెక్షన్‌ను ఇవ్వాలని మాజీ సర్పంచ్ అభ్యర్థించారు. ఇంకా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రేపు ఐలాపూర్ గ్రామాన్ని సందర్శించి, రాబోయే వర్షాకాలంలో రోడ్డు అత్యవసర మరమ్మతులను అంచనా వేయడానికి, సంబంధిత హెడ్ మాస్టర్ సమన్వయంతో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చివేయడమే కాకుండా పాఠశాలలో మరమ్మతు పనులను కూడా ప్రారంభిస్తారన్నారు.

నిత్యవసర ధరలను తగ్గించాలి

నవతెలంగాణ -నర్సంపేట

నిత్యవసర ధరలను తగ్గించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో పదేండ్లలో బీజేపీ ప్రభుత్వం సామాన్యుడిపై ధరల భారం మోపిందన్నారు. దీంతో పేదల జీవనం దయనీయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని అన్నారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాలక కవిత, యాకూబ్, సాంబయ్య నాగరాజు, సతీష్, స్వామి, మమత పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్మియా డిమాండ్ చేశారు. బుధవారం ఖిలా వరంగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయుడు పెట్రోల్ పంపు వద్ద ధర్నా నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా హాజరైన షేక్ బాష్మియా మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిత్యవసర ధరలు పెంచుతూ కార్పొరేట్ సంస్థల కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేసి పేద కుటుంబాలకు 14 రకాల నిత్యవసర వస్తువులను రేషన్ కార్డు ద్వారా అందించాలని అన్నారు. లేదంటే కేంద్ర ప్రభుత్వంపై ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ జిల్లా నాయకులు సంఘీ ఏలేందర్, తాళ్లపల్లి జాన్ పాల్, అక్బర్ పాషా, సువర్ణ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం జాకరంలోని సాంఘిక సంక్షేమ గురుకుల, పాఠశాల, కళాశాల హాస్టల్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హస్టల్ లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులు ఏ తరగతి చదువుతున్నారు ? పాఠశాలలో తరగతులు ప్రారంభమయ్యాయా ? పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజనం, అందిస్తున్న ఆహారం వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ జూనియర్ లెక్చరర్ రాంరెడ్డి, అసిస్టెంట్ కేర్ టేకర్ మహేష్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శన

ములుగు జిల్లా కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ ను జిల్లా కలెక్టర్ దివాకర ఓబుధవారం సందర్శించారు. బస్టాండ్ ను మోడల్ బస్టాండ్‌గా పునర్నించుటకు స్థలాన్ని పరిశిలించారు. బస్టాండ్ పరిసరాలల్లో ప్రభుత్వ భూమి వివరాలను స్థానిక తహసీల్దార్ కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ వెంట వరంగల్ ఆర్‌ఎం విజయ భాను, ఈఈ భాస్కర్, డిప్యూటి ఆర్ఎంఓ భాను కిరణ్, డిఎం సురేష్, బస్ స్టేషన్ మేనేజర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా నియామకాలు

ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిజద విభాగాల్లో ఖాళీ పోస్టులను అవుట్సోర్సింగ్ కింద నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. మే 15న నోటిఫికేషన్ ఇచ్చారని, మే 17 నుండి నుండి 22 వరకు దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను, వెబ్ సైట్ https://mulugu.telangana.gov.in ay ఇప్పటి వరకు వచ్చిన అభ్యర్థనలను స్వీకరించామని అన్నారు. కమిటి నిర్ణయం మేరకు పోస్టుల నియామకం పారదర్శకంగా జరుగుతుందని పేర్కొన్నారు. వదంతులు నమ్మ వద్దని, ఎవరికి డబ్బులు ఇచ్చి యువత మోసపోవద్దని తెలిపారు. మెడికల్ కళాశాల లో పోస్టుల భర్తీ కై ఎవరైనా డబ్బులు అడిగిన, ఇతర అభ్యంతరాలు ఏమైనా ఉంటే కలెక్టరేట్ లోని హెల్ లైన్ నెంబర్ 1800 425 7109 కు తెలియ చేయాలని కోరారు.

'టీ- వాలెట్' పట్ల అవగాహన పెంచాలి

నవతెలంగాణ - ములుగు

మీసేవ నిర్వాహకులందరూ టీ -వాలెట్ మొబైల్ ఆప్ గురించి ప్రజల్లో అవగాహన పెంచాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీసేవ, ఆధార్ సాంకేతిక సమస్యల పై సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. త్వరలో 15 రకాల ధరణి సర్వీసులు మీ సేవలో పొందుపరుస్తారని తెలిపారు. కొంతమంది మీసేవ నిర్వాహకులు ఫిక్స్ రేటు కంటే ఎక్కువ రుసుము వసూలు చేస్తున్నట్టు తమ దష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ ధరణిలో నీ 33 మోడ్యుల్స్ గురించి, ధరణి పోర్టల్ పొందుపరిచే/ జతచేసే డాక్యుమెంట్స్ గురించి వివరించారు. వచ్చే నెల నుండి క్యూఆర్ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా పేమెంట్ చేసేలా సర్వీసులు అప్డేట్ అవుతున్నాయని అన్నారు. ఆధార్ సెంటర్ ను తప్పకుండా ప్రభుత్వ స్థలంలోనే నడపాలని తెలిపారు. ఈ సమావేశంలో టీఎస్ టీఎస్ మేనేజర్ విజయ్, టీఎస్ ఆన్లైన్ మేనేజర్ రాకేష్, 9 మండలాల మీసేవా నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

'సికిల్ సెల్'ను అంతమొందించాలి

నవతెలంగాణ- ములుగు

సమాజం నుంచి సికిల్ సెల్ వ్యాధిని అంతమొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీజ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సికిల్ సెల్ వ్యాధిపై జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ శ్రీజ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని అందరికీ రక్త పరీక్షలు రోగ నిర్ధారణ కొరకు నిర్వహించాలని అన్నారు. ఈ వ్యాధి పట్ల అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. 2047 నాటికి ఈ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశిం చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య మాట్లాడుతూ ఇది వంశ పారంపర్యంగా వస్తుందని తెలిపారు. జూన్ 19 నుండి జూలై 3 వరకు జిల్లాలో రక్త పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. దీనికి చికిత్స లేదని అవగాహనతో మాత్రమే నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, సికిల్ సెల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బంక్‌ను సీజ్ చేస్తాం : డీఎం రాంపతి

నవతెలంగాణ ఏటూరునాగారం ఐటిడిఏ

డీజిల్ పెట్రోల్ను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే పెట్రోల్ బంకును సీజ్ చేస్తామని సివిల్ సప్లై డీఎం రాంపతి హెచ్చరించారు. మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో కొనసాగుతున్న పెట్రోల్ బంకును బుధవారం సివిల్ సప్లై అధికారులు ఆకస్మికంగా పరిశీలించారు. బంకుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వినియోగదారులకు పెట్రోల్ డీజిల్ లేదని చెప్పడం, రైతులకు కావాల్సిన డీజిల్ ని అందించకపోవడం నో స్టాక్ బోర్డులు పెట్టడం, ఆయా మండలాల్లో కొనసాగుతున్న ఇసుక క్వారీలకు చెందిన భారీ వాహనాలకు రాత్రి వేళల్లో డీజిల్ సప్లై చేయడం జరుగుతుందని వినియోగదారులు సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించారు. దాంతో వారు తనిఖీ చేసి వివరాలను తెలుసుకున్నారు. డీజిల్ పెట్రోల్‌ను వినియోగదారులకు రైతులకు అందుబాటులో ఉంచకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువతకు ఉద్యోగ అవకాశాల పట్ల అవగాహన

నవతెలంగాణ-వాజేడు

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలపై బుధవారం వాజేడు మండలం ఘనపురం గ్రామం లో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఐటిడిఏ జెడిఎం కొండలరావు హాజరై ఐటీడీఏ నుండి వచ్చే పథకాలపై అవగాహన కల్పించారు. యువతకు జాబ్ మేళాలో ఉన్న ప్రాజెక్టుల గురించి తెలిపారు. ఐటీడీఏ పథకాల గురించి వివరించారు. యువత చదువుపై మక్కువ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మండల కోఆర్డినేటర్లు కామేష్, హనుమంత్, కాఫెడ్ సంస్థ సిబ్బంది ప్రసాద్, భాస్కర్,రమాదేవి, స్వరూప,యువత పాల్గొన్నారు.

జూన్ 25ను బ్లాక్ డేగా అభివర్ణించాలి : మార్తినేని



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అధికారకాంక్షతో దేశాన్ని తామే పరిపాలించాలని రాక్షస మనస్తత్వంతో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశానికి జాతీయ అత్యవసర పరిస్థితి (నేషనల్ ఎమర్జెన్సీ) యావత్ దేశాన్ని చీకట్లోకి నెట్టివేసిందని జూన్ 25 ను బ్లాక్ డేగా అభివర్ణించాలని క్రమశిక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చివరిగా జరిగిన పార్లమెంటు ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాల మధ్య కులాల మధ్య అబద్దాలను ప్రచారం చేస్తూ తద్వారా అధికారం చేపట్టవచ్చు అనే భావంతో వ్యవహరించిందన్నారు. భారతదేశాన్ని అభివద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా భారతీయ జనతా పార్టీ 10 సంవత్సరాల మోడీ పాలనలో 80 లక్షల మంది బిపిఎల్ నుండి ఏ పీఎల్ కు చేరారని వివరించారు. ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి బిజెపి మూడోసారి అధికారం చేపడితే రాజ్యాంగాన్ని రద్దు చేస్తాయి అనే అబద్ధపు ప్రచారాలు చేశారని అన్నారు. తెలంగాణలో 1969 ఉద్యమంలో 369 మంది యువకుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రతిపక్షాలను లేకుండా చేశాయని యావత్ దేశంలోని 654 జిల్లాలలో యాంటీ ఎమర్జెన్సీ డే కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఏడు నూతల నిషిధర్ రెడ్డి, నాయకులు చదువు రామచంద్రారెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, లింగంపల్లి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ ఎదురుచూపులు..?

- ప్రజాపాలన సైట్‌లో సాంకేతిక సమస్యలు
- మండల కార్యాలయం చుట్టు ప్రజల చక్కర్లు
- గ్యాస్ సబ్సిడీ, కరెంట్ జీరో బిల్లులు రాక ఇబ్బందులు
- ప్రభుత్వం స్పందించాలని దరఖాస్తుదారుల వేడుకలు





నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారికి ఎదురు చూపులు తప్పడం లేదు.గ్యాస్ సబ్సిడీ, జీరో విద్యుత్ బిల్లుల కోసం దరఖాస్తులు అందజేసినప్పటికి చాలామందికి సాంకేతిక సమస్యలు,దరఖాస్తుల్లో తప్పిదాల కారణంగా పథకాలు వర్తించడం లేదు.దింతో మండల పరిషత్ కార్యాలయం చుట్టు ప్రజలు చక్కర్లు కొడుతున్నారు.ఎలక్షన్ కోడ్ ముగియడంతో ప్రజాపాలన సైట్ తిరిగి ప్రారభం కాగా, సాంకేతిక కారణాలతో సైట్ మండల కేంద్రంలో తెరుచుకోవడం లేదనే లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. తెరుచుకున్న ఎడిట్ అప్షన్, ఇతర టెక్నీకల్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

దరఖాస్తులు ఇలా.....

గతేడాది డిసెంబర్ 28 నుంచి ఈ ఏడాది జనవరి 6వ తేదీ వరకు 15 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించారు.మండల వ్యాప్తంగా 7,433 నివాసాలు ఉండగా, జనాభా 25,343 ఉంది. ఒక్కొక్క ప్రజాపాలన దరఖాస్తులో ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు.అందులో నుంచి ఒక్కొక్క పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్రోడీకరించి ఏయే పథకానికి ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారో విభజించారు.మండల వ్యాప్తంగా అభయహస్తం పథకానికి మొత్తం 9,357 దరఖాస్తులు వచ్చినట్టుగా అధికారుల లెక్కలు చెబుతున్నాయి.

అయోమయంలో లబ్ధిదారులు...

గ్రామాల్లో తీసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ప్రయివేటు ఆపరేటర్ల సహకారంతో ఆన్ లైన్లో నమోదు చేశారు.ఇందులో చాలామందికి సరైన అనుభవం లేకపోవడంతో దరఖాస్తు దారుల పేర్లు,మీటర్ యుపిఎస్,ఆధార్,తెల రేషన్, గ్యాస్ కనెక్షన్ నెంబర్లు తప్పుగా నమోదు చేయడం,ఈ దరఖాస్తులు నేరుగా అధికారుల చేతుల్లోనే వెళ్లడంతో వారుకుడా తప్పిదాలు సరిచేయకుండానే ఒకే చేయడంతో చాలామంది అర్హులైన వారు కూడా గ్రుహజ్యోతి, సబ్సిడీ గ్యాస్ పథకాలకు దూరమైయ్యారు.మండలంలో మొత్తం 5,512 మీటర్లు ఉండగా ఇందులో 3,649 మంది జీరో బిల్లుకు ఎంపిక కాగా మిగతా 1,863 మంది పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.అలాగే మండలంలో 8,341 కనెక్షన్లు ఉండగా ఇందులో సగానికి పైగానే ప్రభుత్వం అంధించే రూ.500 సబ్సిడీ వర్తించనట్లుగా తెలుస్తోంది.

పథకాలు వర్తింపజేయాలి : అక్కల బాపుయదవ్, భారత యువజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీరో విద్యుత్ బిల్లు, సబ్సిడీ గ్యాస్ పథకాలు అర్హులందరికీ వర్తింపజేయాలి.అర్హులు దరఖాస్తులు చేసుకున్న ప్పటికి ఆపరేటర్ల దప్పిదాలుతో అమలు కాక పేదలు నష్టపోతున్నా రు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు మండల పరిషత్ కార్యాలయంలో అపరేటర్స్ కు ఎడిట్ అప్షన్, నూతన ఎంట్రీ అప్షన్ ఇవ్వాలి.

లోపాలు సరి చేస్తున్నాం : శ్యాం సుందర్, ఎంపిడిఓ

ఎన్నికల కోడ్ ముగిశాక ప్రజాపాలన సైట్ ఓపెన్ అయింది. కానీ ఎడిట్ అప్షన్,కొత్త దరఖాస్తుల స్వీకరణకు ఆదేశాలు రాలేదు.చిన్నచిన్న సమస్యలు సరిచేస్తున్నాం.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ


నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నార్లపూర్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్, ప్రైమరీ స్కూల్స్ విద్యార్థులకు కొమరవెల్లి ముక్తేశ్వర్ వారి తల్లిదండ్రులు వైకుంఠం, వనమాల జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ బుక్స్, కంపాస్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నడికూడ మండల ఎంపీపీ మచ్చ అనసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు అలాగే విద్యార్థుల అభి వృద్ధికి వారు చేయూతను అందించాలని కోరారు. అనంతరం కొమురవెల్లి ముక్తేశ్వర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వర్, పిఎస్ హెచ్ఎం శ్రీహరి, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ మచ్చ రవీందర్, రిటైర్డ్ టీచర్ శనగరపు సాంబయ్య, కొముర వెల్లి వీరేశం, సదానందం, ప్రకాశం, శ్రీనివాస్, సదానందం పాల్గొన్నారు.

హైటెక్ సిటీ 'యశోద'లో ఆధునిక చికిత్సలు

- సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నాగార్జున మాటూరు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ జిల్లాకు చెందిన 38 ఏళ్ల మహిళ శైలజా శ్వాస ఇబ్బంది, కడుపు నొప్పి, శరీర నొప్పుల లక్షణాలతో మే 9న హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ వైద్య సిబ్బంది అనేక వైద్యపరీక్షలు చేసి ఆధునిక వైద్యచికిత్స అందించగా తిరిగి పూర్వపు సాధారణ జీవితాన్ని సాగిస్తున్నట్లు హైటెకొసిటీ యశోద ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నాగార్జున మాటూరు తెలిపారు. మొదటిసారి పరీక్షలు నిర్వహించగా మూత్రపిండాలు, కాలేయం, గుండె పని చేయకపోవడం మయొకార్డిటెస్ లాంటి సమస్యలతో మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ కారణంగా ఆమెను వెంటనే వెంటిలేటర్ ప్రోన్ వెంటిలేషన్ యాంటి మైక్రోబియల్స్ సపోర్టివ్ కేర్ ద్వారా చికిత్స ప్రారంభించి యశోద హాస్పిటల్ సీనియర్ వైద్య బృందం వారు నెఫ్రాలజీ, హెమటాలజీ కార్డియాలజీ గ్యాస్ 2 ఎంట్రాలజీ సంప్రదింపులతో ఇంట్రా వీనాస్ యాంటీ బయోటిక్స్ సహాయక చర్యలను అందించామని తెలిపారు. బుధవారం హనుమకొండ నక్కలగుట్ట లోని ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ నాగార్జున మాటూరు మా ట్లాడుతూ యశోద హాస్పిటల్ లోని తమ బృందం మల్టీ డిస్ప్లెనరీ విధానాన్ని ఉపయోగించి అసాధారణమైన సంరక్షణను అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. అవయవప్రమేయంతో కూడిన స్కబ్ ట్రై పాస్ వంటి వ్యాధుల పట్ల ఆరోగ్య సంరక్షణ నిపుణుల నైపుణ్యత కు ఇది నిదర్శనం అన్నారు. శైలజ చికిత్సకు స్పందించడమే కాక స్థిరమైన స్థితిలో అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని మందులను వినియోగించి సంపూర్ణ ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మేనేజర్ ఎస్. నరేష్ అసిస్టెంట్ మేనేజర్ ఏ. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి : కలెక్టర్ రాహుల్‌శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

అంటువ్యాధులు ప్రబలే కాలం తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబల కుండా చేపట్టాల్సిన నియంత్రణ చర్యలపై పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఐసిడిఎస్, బిసి, ఎస్సి, గిరిజన సంక్షేమ, విద్యా, డిఆర్డిఏ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఈ కాలంలో దోమలు వ్యాప్తి వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు సోకే అవకాశముందని అన్నారు. గత సంవత్సరం 18 డెంగీ, 14 మలేరియా కేసులు నమోదయ్యాయని, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 4మలేరియా కేసులు నమోదయినట్లు తెలిపారు. జ్వరాలు ప్రబలే ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు వైద్య క్యాంపులు నిర్వహించి జ్వరాలు నియంత్రణకు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. పంచాయతి, మున్సిపల్ పరిధిలో క్రమం తప్పక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధముగా పంచాయతీ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలో మురుగునీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి యాంటీ లార్వా స్ప్రే చేయడంతో పాటు ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేయాలని పేర్కొన్నారు. మంచినీటి కలుషితంవల్ల డయేరియా ప్రబలే అవకాశం ఉందని, మంచినీటి పైపులు లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలని, సురక్షిత మంచినీరు సరఫరా చేయువిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ సిబ్బంది మలేరియా,డెంగి వంటి వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, అన్ని పాఠశాలలో మురుగునీటి నిలువ లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి ఇంటి పరిసరాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా పరిశుభ్రం చేసేందుకు గ్రామ, మున్సిపల్ స్థాయిలో విస్తత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పూలకుండీలు, టైర్లు, ఖాళీ డబ్బాలు, సీసాలు, కొబ్బరి బొండాలు, నీటి తొట్లు తదితర వాటిలో నీటి నిల్వలు వల్ల దోమలు వ్యాప్తి జరుగుతుందని ప్రతి కుటుంబం పక్కాగా డ్రై డే పాటించే విధముగా అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. బిసి, ఎస్సి, గిరిజన, మైనార్టీ తదితర శాఖల అధికారులు హాస్టళ్లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మురుగునీటి నిల్వలు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని నిల్వ ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో దోమలు వ్యాప్తిని అరికట్టేందుకు నిరంతరయంగా ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో ర్యాపిడ్ టీములు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. మురుగునీరు, వర్షపునీరు నిల్వలు ఉండకుండా సాఫీగా వెళ్లేందుకు మురుగుకాల్వలుపరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు తొలగించాలని మున్సిపల్ పంచాయతీ అధికారులను ఆదేశించారు.

పంచాయతీ మున్సిపల్ పరిధిలో మాంసాహారాలు విక్రయించే వ్యాపారులకు పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. నిల్వ ఉన్నటువంటి మాంసాహారాలు విక్రయించకుండా తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి నెలా క్రమం తప్పక 1, 11, 21 తేదీల్లో మంచినీటి ట్యాంకులను పరిశుభ్రం చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టామ్ టామ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మహిళా శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ అధికారి శైలజ, డిఆర్డిఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏమి కొనేటట్టు లేదు... ఏమి తినేటట్టు లేదు

- మండుతున్న నిత్యవసర వస్తువులు ధరలు
- కూరగాయల ధరలు పైపైకి - నిరుపేదలపై ఆర్థిక భారం



నవతెలంగాణ-శాయంపేట

నిత్యవసర వస్తువుల ధరల రెక్కలు రావడంతో సామాన్య నిరుపేదల జీవనం కష్టతరంగా మారుతుంది. పొద్దంతా కష్టపడి సంపాదించే కూలి కంటే కొనుగోలు చేసి తినాల్సిన వస్తువుల ధరలు అధికంగా ఉండడంతో నిరుపేదల ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. సరుకులు కొనలేక, కడుపునిండా తిండి తినలేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతిరోజు వినియోగించే ఆహారంలో వినియోగించే బియ్యం, పప్పులు ధరలు ఆకాశాన్ని అంటుతుండగా, దీనికి తోడుకూరగాయల ధరలు కూడా రోజురోజుకు పైపైకి పెరుగుతున్నాయి. కూలీలకు పెరుగుతున్న ధరలతో సరైన పౌష్టికాహారం అందక పచ్చడి మెతుకులతో జీవితాన్ని నెట్టుకొస్తున్నారు. నిత్యవసర వస్తువుల పెరుగుదల ప్రజల జీవన స్థితిగతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద కుటుంబాలు మండుతున్న ధరలతో విలవిలలాడుతున్నారు. కూలీలకు వచ్చే కూలీ డబ్బులతో పూర్తిస్థాయిలో సరుకులు కొనడం గగనతమవుతుంది. చిరు ఉద్యోగులకు నెలనెలా వచ్చే అరకోర వేతనాలు కుటుంబ పోషణకే సరిపోతోంది. పిల్లలకు స్కూల్ ఫీజుల చెల్లింపు, పుస్తకాల కొనుగోలు, యూనిఫామ్స్ కొనుగోలు కోసం తంటాలు పడుతున్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు, కూరగాయల ధరలు సామాన్యులకు అందకుండా ఆకాశాన్ని అంటుతుండగా, ప్రభుత్వం ధరల తగ్గింపుపై ఏ విధమైన చర్యలు చేపట్టడం లేదు. నిరుపేదలకు సంక్షేమ పథకా లు అందజేస్తున్నామని ఆర్భాటాలు చేస్తున్నప్పటికీ, మరోవైపు రోజు వినియో గించే నిత్యవసర వస్తువుల ధరలు, కూరగాయల ధరలు తగ్గించడంలో మాత్రం శ్రద్ధ కనిపించడం లేదు. ఫలితంగా నిరుపేదలపై ఆర్థిక భారం పడుతుంది.

పెరిగిన కూరగాయల ధరలు

శాయంపేట గ్రామంలో ప్రతి శనివారం నిర్వహించే తై బజార్లో కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటాయి. పచ్చిమిర్చి కిలోకి 100 రూపాయలు పలికి ఘాటెక్కిస్తుండగా, టమాట కిలో 90 రూపాయలు, వంకాయ కిలో 90, బీరకాయ కిలో 90, క్యారెట్ కిలో 100, క్యాబేజీ కిలో 80, క్యాప్సికం కిలో 120 ధర పలుకుతుండగా, కేవలం బెండకాయ మాత్రమే కిలో 40 రూపాయల పలుకుతుంది. వీటికితోడు నిత్యవసర వస్తువులు బియ్యము, పప్పులు, చింతపండు, నూనెల ధరలు పెరగడంతో సామాన్యులపై అదనపు భారం పడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ధరలపై నియంత్రణ చేపట్టి సామాన్యులకు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేదలపై భారం : తోట బిక్షపతి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణ చేయకపోవడంతో నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్యులు జీవించలేని విధంగా ఉన్నాయి. ప్రతినిత్యం వినియోగించే చింతపండు, ఉల్లిగడ్డ, అల్లం, ఎల్లిగడ్డ, పప్పులు, నూనెల ధరలు పెంచడంతో సామాన్యులపై ఆర్థిక భారం పడుతుంది. రెక్కాడితేగాని డొక్కాడని కూలీలు పెరిగిన నిత్యవసర వస్తువులు, కూరగాయలు ధరలతో కొనలేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. మోడీ అధికారం చేపట్టాక 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను వెయ్యి రూపాయలకు పెంచారు. ధరల నియంత్రణ కోసం సమరశీల పోరాటాలు చేసి పేదలకు న్యాయం జరిగే విధంగా చూస్తాం.

నూతన విద్యావిధానంపై అంగన్‌వాడీలకు శిక్షణ

- మహాదేవపూర్ సిడిపిఓ రాధిక



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానంపై (రివైజెడ్ సిలబస్) మండలంలోని అంగన్ వాడి టీచర్లకు మాస్టర్ ట్రైనర్స్ తో శిక్షణ తరగతులు కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో మండల సూపర్ వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించినట్లుగా మహాదేవపూర్ ప్రాజెక్టు సిడిపిఓ రాధిక తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు శిక్షణ తరగతులు మండలంలో మూడు రోజులపాటుగా కొనసాగినట్లుగా తెలిపారు.ఈ శిక్షణ తరగతుల్లో చిన్నారులకు సులబతరంగా బోధించడంపై,ఆటపాటలతో చదువు చెప్పడం, మూడు రోజులు డే వాయిస్, ఆక్టివ్ వాయిస్ చేయించడం జరిగిందన్నారు.కార్నర్ సమావేశాలు ఏర్పాటు చేసి తరగతి వాతావరణం, సిలబస్ ప్రకారం కథలు,పాటలు, సజనాత్మకత తదితర అంశాలపై గ్రూపు వైజ్ గా ఇచ్చి యాక్టింగ్, చార్ట్స్ చేయించి ప్రదర్శన ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ నాగరాని, జె వీణ,బాగ్యలక్ష్మీ, అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

మంత్రిని విమర్శిస్తే సహించేది లేదు

నవతెలంగాణ-మహాదేవపూర్

నిజాయితీకి మారుపేరైన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే సహించేది లేదని జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో తప్పుడు ప్రకటనలు చేస్తూ విమర్శలు చేసేవారికి ఆత్మ పరిశీలనవసరమన్నారు. తప్పుడు పనులు చేస్తే నిజాయితీగా విమర్శిస్తే స్వీకరిస్తామని ఇష్టానుసారం మాట్లాడితే మూల్యం చెల్లించక తప్పదన్నారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత అభివృద్ధి కోసం రూ.60 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత మంత్రి శ్రీధర్ బాబుది అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇంటర్, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, నర్సింగ్ కాలేజ్ తీసుకొచ్చింది ఎవరో ప్రజలకు తెలుసునన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌సెంటర్లో ధర్నాచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు, కూరగాయలు, పప్పులు, నూనెలు, ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నిత్యా వసర వస్తువుల ధరలు తగ్గించాలని, లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కర్రె లక్ష్మణ్, తండముండ య్య, నిమ్మల మనోహర్, మర్రి విజయ్, అంబాలస్వామి, సూ ర మొగిలి, మేకల విజయ, పాటి సావిత్రి, తండ రాధిక, పి రాజిరెడ్డి, తిరుమల, సంజీవ్, కనకమ్మ, మనోహర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని వ్యవసాయ అధికారులు

- ఏడీఏ లేక ఖాళీగా ఉన్న కుర్చీ
- కలెక్టర్ తనిఖీలు చేస్తున్నా చలనం లేని వ్యవసాయ అధికారులు



ఏడీఏ కార్యాలయంలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు



తాళం వేసి ఉన్న ఏవో కార్యాలయం

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ అభివద్ధికి పెద్దపీట వేస్తామంటూ ఎన్నో ఆర్భాటాలతో, ప్రచారాలతో సమావేశాలతో, వీడియో కాన్ఫరెన్స్‌లను అనుదినం ఎప్పటికప్పుడు అధికారులకు సమావేశాన్ని పొందుపరుస్తూ అవగాహనలు కల్పిస్తున్నా మాకేం పట్టదన్నట్లు మేము వచ్చిందే సమయం... ఆ సమయంలోనే రైతులొస్తే కావలసిన సలహాలు ఇస్తాం!. లేదంటే మాఇష్టం. ఎప్పుడు ఎక్కడుంటామో .. సిబ్బంది ఎక్కడెక్కడ ఉంటారో, ఎక్కడో ఓ చోట ముచ్చట్లకు ముడిపడిసెల్ ఫోన్లకే పరిమితమే అవుతూ చెప్పకనే సమాధానం చెబుతూ మాకేం తెలియదని చెబుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు వస్తే ప్రభుత్వ సంక్షేమల గురించి ,సబ్సిడీల గురించి రై తుబంధు , రుణమాఫీల గురించి ఎలాంటి సమాచారం దొరుకుతుందో అని ఎంతో దూరం నుండి వ్యయప్రయాసాలకోర్చి కార్యాలయానికి వస్తే ఏఅధికారులు, సిబ్బంది లేక వెలవెల బోతుండడంతో చేసేది ఏమీ లేక తిరుగు వెళ్లాల్సిన దుస్థితి రైతుల స్పష్టంగా కనబడుతుంది అనే వాదనలు లేకపోలేదు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రతి రైతు వేదికలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ సమక్షంలోనే ఏర్పాటుచేసిన 24 గంటలు కాకముందే వ్యవసాయ శాఖ అధికారులు వారి విధులకు సమయానికి రాక మేము వచ్చినప్పుడు సమయం. చెప్పిందే వేదం అనే ధోరణలో అధికార యంత్రాంగం లేకపోలేదనే విమర్శలు మిన్నంటుతున్నాయి. బుధవారం ఉదయం 11:30 గంటలకు 'నవతెలంగాణ' పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ లోని వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సందర్శించగా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చింది. గతంలో ఎప్పుడొచ్చినా రైతాంగానికి సంబంధించిన సమాచారం కోసం తెలుసుకోవాలంటే ఆఫీ సులో ఎవరో ఒకరు కనీసం ఉండేది .ఆ పరిస్థితి నేడు లేకపోవడం అధికారుల సిబ్బంది వింత పోకడలకు నిదర్శనంగా ఏర్పడుతుంది. స్థానిక అటెండర్ మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయానికి ,ఏ డి ఏ కార్యాలయానికి ఏం చక్కగా తాళాలేసి రికార్డు రూములో కూర్చుని మొబైల్ ఫోన్ కే పరిమితమై ఉండడంతో నవతెలంగాణ రిపోర్టర్ దష్టిలో అధికారులు లేకపోలేదు కంటపడడంతో స్థానిక అటెండర్ను అడగగా సార్ ఎప్పుడు వస్తారో ....మాకు తెలియదు. ఏం చెప్పలేదు. కొందరు లీవ్‌లో ఉన్నారంటూ సమాధానం చెబుతూ దాటవేసే ధోర ణిలో లేకపోలేదు. గత ప్రభుత్వం రైతులపై పక్షపాత ధోరణి తో సంక్షేమ ఫలాలు అందలేదని వేదనలో కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రైతు నేస్తంతో అందుబాటులో ఉండి అధికారులు రైతు బతకడానికి భరోసాగా ఉంటారనుకుంటే ఆ అధికారులు సమయానికి రాకపోవడం తీవ్ర నిరాశకులోనై ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటనలు లేకపోలేదనే ధోరణిలో రైతులు లేకపోలేదు . స్థానిక సంబంధిత అధికారులు తనిఖీలపేరిట వివిధ గ్రామాల్లో పర్యటిస్తున్నా మంటూ సమాధానాలు చెబుతూ ఆఫీసులకు రాకపోవడం మరి విడ్డూరంగానే ఉందనే వాదనలు లేకపోలేదు. కనీసం సిబ్బంది, అటెండర్లు సైతం లేకపోవడం పలు అనుమానాలకు తావివ్వడమేకాకుండా సెలవు దినమేమో అనే ధోరణిలో రైతులు సైతం లేకపోలేదు. ఇలా అయితే ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ అభివృద్ధికి ఆటంకమే కాకుండా రైతు మనుగడ దెబ్బకు ప్రమాదం లేకపోలేదని వాదన లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించి రైతులు కార్యాలయాకు వస్తే సమాచారం ఇచ్చే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.

క్షేత్ర పరిశీలనలో ఉన్నాం : ఏడీఏ రవీందర్

ఏడిఏ కార్యాలయంలో కుర్చీ ఖాళీగా దర్శనమివ్వడంతో ఫోన్‌లో సమాచారాన్ని అడగగా డివిజన్ పరిధిలో ని ఏడు మండలాలకు అధికారిగా ఉంటూ ఏదో ఒక రోజు ఫీల్డ్ విసిట్ చేయాల్సిన పరిస్థితి ఉంది. అందులో భాగమే దామెర మండల వ్యవసాయ క్షేత పరిశీలన చేస్తున్నామని మా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వం ఉన్నత అధికారుల ఆదేశానుసారం ఆధ్వర్యంలో ప్రతిరోజు ఏదో ఒక గ్రామాల్లో వ్యవసాయ పంటలపై పరిశీలన చేస్తూ రైతులకు సలహాలు సూచనలు చేస్తూ ఫర్టిలైజర్లపై తనిఖీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతూనే ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాల్సింది ఉంది సమయపాలన పాటిస్తాం వేలంపల్లి గ్రామ వ్యవస్థా క్షేత్ర పరిశీలన ఉన్నాం. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా బుధవారం కార్యాలానికి వచ్చి వెలంపల్లి గ్రామంలోని వ్యవసాయ క్షేత పరిశ్రమలో రైతులను కలిసి రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నాం. అలాగే మండల పరిధిలోని ఏదో ఒక గ్రామంలో ఏఈవోలు సైతం గ్రామ వ్యవసాయ క్షేత్రాల పరిశీలనలో ఉండడంవల్ల ఆఫీసులో లేకపోవడంతో తాళం వేసి ఉంది అలాంటివి మళ్లీ పునరావతం కాకుండా సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూస్తాం నాకేం తెలియదు సమయానికి వచ్చా. అటెండర్ ప్రసాద్ నాకేం తెలియదు ఆఫీస్ సమయపాలనకే వచ్చి తాళం తీశా పెద్ద సార్లు ఎవరు రాలేదని తాళాలు వేసి రికార్డు రూమ్ లో కూర్చున్న సార్లు ఎప్పుడు వసరో ఎటు వెళతారో నాకేం చెప్పరు.